రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
మీలో చక్కని వేదికగా నిలుస్తాంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తాంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

hmda | TS RERA | SBI APPROVED | T4 HOMES
Ultra Luxurious 4BHK Villas
Gated Community

30 Villas | 2750Sft To 3610Sft | ₹ 6,999/- Per Sft
Starting From ₹ 6,999/- Per Sft.
Gundlapochampally North Hyderabad
ORR
Call Now +91 96965 71571
G+2 4BHK Villas
RERA Number : P02200006470

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 177, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 మంగళవారం - 17 - సెప్టెంబర్ - 2024 , వెల రూ.2/-

తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట
రాహుల్ గాంధీ తండ్రిది పెడతారా

- స్వపరిపాలన సౌధం ముందు స్వార్థ రాజకీయాలకు తెరతీస్తారా? అని ఆగ్రహం
- తెలంగాణ తల్లిని అవమానిస్తారా? తల్లితో ఆటలాడతారా? అని నిలదీత
- కాంగ్రెస్ పార్టీని తెలంగాణ సమాజం క్షమించదన్న కేటీఆర్

వివరాలు 2లో..

హైదరాబాద్ : తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టవలసిన చోట రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని పెడతారా? అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.

సీఎం మమతా బెనర్జీ ఆఖరి ప్రయత్నం సఫలం...

చర్చలకు వైద్యుల అంగీకారం

- సీఎం మమతా బెనర్జీ 5వ ప్రయత్నంలో చర్చలకు సమ్మతం తెలిపిన వైద్యులు
- పూర్తిగా వీడియోగ్రఫీ చేయాలని డిమాండ్
- సీఎస్ పంపిన మెయిల్‌కు స్పందించిన వెస్ట్ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్

వివరాలు 2లో..

న్యూఢిల్లీ, : కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్‌లో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారానికి నిరసనగా కొన్ని వారాలుగా ఆందోళన చేపడుతున్న వైద్యులు ఎట్టకేలకు సీఎం మమతా బెనర్జీతో చర్చలకు అంగీకరించారు. ఆఖరి ప్రయత్నంగా 5వ సారి విజ్ఞప్తి చేయగా చర్చలకు వెస్ట్ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ సుముఖత వ్యక్తం చేసింది. హత్యాచారం కేసులో సీబీఐ తాజా అరెస్టులతో సాక్ష్యాల ట్యాంపరింగ్‌ను ఎత్తిచూపుతోందని, అందుకే చర్చలలో పారదర్శకత అవసరమని వైద్యులు స్పష్టం చేశారు.

కేజ్రీవాల్ రాజీనామా చేస్తే..
ఢిల్లీ తదుపరి సీఎం ఎవరు..

2

- మరో రెండ్రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్టు కేజ్రీవాల్ ప్రకటన
- రేసులో అతిశీ, గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లోట్, సునీతా కేజ్రీవాల్

న్యూఢిల్లీ, : ముఖ్యమంత్రి పదవికి మరో రెండ్రోజుల్లో రాజీనామా చేయబోతున్నట్టు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేయడంతో.. మరి తదుపరి సీఎం ఎవరన్న చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో పార్టీలోని

మేం అధికారంలోకి వచ్చాక..
రాజీవ్ విగ్రహాన్ని అక్కడికే తరలిస్తాం

హైదరాబాద్ : తెలంగాణ సెక్రటేరియట్‌లో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అయితే.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో పెట్టడంపై మొదట్నుంచి బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది. తాజాగా సోమవారం రాజీవ్‌గాంధీ విగ్రహం ఆవిష్కరణ కూడా అవ్వడంతో రాజకీయ వేడి మరింత ఎక్కువైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన చర్యకు వ్యతిరేకంగా ఆయన నిరసనలకు పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయాక.. బీఆర్ఎస్ మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు కేటీఆర్. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని.. గాంధీ భవన్‌కు తరలిస్తామని చెప్పారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి ఆత్మను సీఎం రేవంత్‌రెడ్డి తాకట్టు పెట్టారని మండిపడ్డారు. తెలంగాణ అస్థిత్వంతో పెట్టుకుంటే రాజకీయ సమాధే అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

రండి... విగ్రహాన్ని ఎవడు తొలగిస్తాడో నేను చూస్తా

- సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై ఫైర్
- నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లేళ్లు మొలిపిస్తానని వార్నింగ్

హైదరాబాద్ : తెలంగాణ సెక్రటేరియట్ లో రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు అంశం తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహమా? అంటూ కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో బదులిచ్చారు. ఇవాళ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. రండి... విగ్రహాన్ని ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా... మాపై నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లేళ్లు మొలిపిస్తా అని హెచ్చరించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా తామే పెడతామని స్పష్టం చేశారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. తెలంగాణను మొత్తం దోచుకోవాలి, తామే దోచుకోవాలని కేసీఆర్ కుటుంబం భావిస్తోందని, కానీ కాంగ్రెస్ కార్యకర్తలు బండకేసి కొడతారని వాళ్లు ఊహించలేదని అన్నారు. "ఆయన ఇంకా షాక్ నుంచి తేరుకోలేదు. ఫాంహౌస్ లో ఆయనకు రెగ్యులర్ గా షాక్ ట్రీట్ మెంట్ లు జరుగుతున్నాయి. ఎందుకంటే... అధికారం పోయింది, ప్రజాపాలన వచ్చింది, గడీలు బద్దలైపోయాయి, ఇవాళ వాళ్ల బతుకులు దివాలా తీశాయి అనే వాస్తవాలు ఆయనకు ఇంకా అర్థం కావడం లేదు కాబట్టి. ఈ లోపల కొంతమంది చిల్లరమల్లరగాళ్లను మాపై మాట్లాడిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలారా అప్రమత్తంగా ఉండాలి. ఈ కాలకేయ ముఠా మళ్లీ గ్రామాల మీదికి రాబోతోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు మదం దిగలేదని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబ పాలన అని విమర్శిస్తున్నారని... మరి కేసీఆర్ సీఎంగా, కొడుకు, అల్లుడు మంత్రులుగా వ్యవహరించలేదా అని ప్రశ్నించారు. త్యాగం అంటే సోనియా గాంధీది... వీళ్లు చేసింది కూడా ఓ త్యాగమేనా? అని పేర్కొన్నారు. వారసత్వ రాజకీయాలు అని పదే పదే అంటున్నారు... తండ్రిని అడ్డుపెట్టుకుని కొందరు పదవులు పొందలేదా? అని రేవంత్ నిలదీశారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ఇందిరాగాంధీ ఏ పదవి కూడా చేపట్టలేదని వివరించారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిందే రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. కంప్యూటర్లు రాకపోతే సిద్ధిపేటలో ఇడ్లీ, వడ అమ్ముకునేవాళ్లని ఎద్దేవా చేశారు. అవినీతిపరులకు గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. ఎక్స్ లో ట్వీట్ చేసేవాళ్లు ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలని పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

సీఎం రేవంత్ ను కలిసి చెక్కులు అందించిన చిరంజీవి

2

- వరద బాధితులకు ఇటీవల రూ.50 లక్షలు విరాళం ప్రకటించిన మెగాస్టార్
- రామ్ చరణ్ తరఫున మరో రూ.50 లక్షల విరాళం
- తాజాగా తెలంగాణ సీఎంతో భేటీ.. శాలువా కప్పి సన్మానించిన సీఎం

ఒకేరోజు 13,326 గ్రామసభలతో
ప్రపంచ రికార్డుకెక్కిన ఏపీ

2

- ఆగస్టు 23న 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు
- గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు
- స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందన్న జనసేనాని
- హైదరాబాద్‌లోని పవన్ నివాసంలో ధృవపత్రాన్ని అందజేసిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్

నిమమజ్జనం ఏర్పాట్లు
పర్యవేక్షణపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణపై సీఎం రేవంత్ కీలక సూచనలు..
సాగర్ వద్ద నిమజ్జనాల కోలాహలం
జీహెచ్ఎంసీ ఏర్పాట్లు


2లో

హైదరాబాద్: గణేష్ నిమమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈరోజు(సోమవారం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికు సీపీ ఆనంద్ వివరించారు.

చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణపై సీఎం రేవంత్ కీలక సూచనలు..

ట్యాంక్ బండ్‌తో పాటు ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పర్యవేక్షణతో పాటు ప్రతీ గంటకు ఒకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్

ప్రధాని మోదీని కలవడం సంతోషం కలిగించింది

గుజరాత్ లోని గాంధీ నగర్ లో ప్రపంచ పునరుత్పాదక ఇంధన సదస్సు

హాజరైన ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు

ఇంధన రంగానికి అనుకూల వ్యూహాలు అవసరమన్న చంద్రబాబు

వివరాలు 2లో..

అమరావతి : గుజరాత్ లోని గాంధీ నగర్ లో ఇవాళ 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా హాజరయ్యారు.

తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ రైళ్లు..
వర్చువల్‌గా ప్రారంభించిన మోదీ

వివరాలు 2లో..

- సికింద్రాబాద్-నాగ్‌పుర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు 19వ తేదీ నుంచి అందుబాటు
- ఈ నెల 20 నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది
- "దేశాభివృద్ధి కోసం ఎలాంటి అవకాశం వదులుకోలేదు
- వంద రోజుల్లో రూ. 15 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభ

అహ్మదాబాద్: దుర్గ్-విశాఖపట్నం వందేభారత్ రైలును సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇప్పటికే విశాఖపట్నం- సికింద్రాబాద్, భువనేశ్వర్- విశాఖపట్నం, సికింద్రాబాద్- విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది.

గవర్నమెంట్ స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు..

- పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించే ఆయుధం చదువు మాత్రమే
- స్కూళ్ల పిల్లలను ప్రైవేటు బాట పట్టించడానికి కుట్రను అమలు చేస్తున్నారు
- తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వస్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారు
- గవర్నమెంటు స్కూలు పిల్లలు, అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు దేంట్లోనూ తక్కువ కాదు

అమరావతి : గవర్నమెంట్ స్కూళ్లలో సీబీఎస్ఈ రద్దుతో మీరు మరోసారి పేదల వ్యతిరేకి అని నిరూపించుకున్నారని సీఎం చంద్రబాబుపై జగన్ విమర్శలు గుప్పించారు. తద్వారా నాణ్యమైన విద్యకు గండి కొడుతున్నారని విమర్శించారు. తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వస్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారని ఆరోపించారు. మీ ఇళ్లల్లో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలనుకుంటారు కానీ, గవర్నమెంటు స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు? వాళ్లు ఎప్పటికీ కింద స్థాయిలోనే ఉండిపోవాలా? వారి జీవితాలకు మీరు శాపంపెట్టిన మాదిరిగా ఈ నిర్ణయాలు ఏంటి? అంటూ ప్రశ్నించారు. దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో గవర్నమెంటు స్కూళ్ల రూపురేఖలు మార్చే కార్యక్రమాలను రద్దుచేయడం

అలాంటి వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం

2లో

గత ఐదేళ్లు వర్సిటీలను రాజకీయ పునరావాస వేదికలుగా మార్చారన్న లోకేశ్
వర్సిటీలను ప్రక్షాళన చేస్తున్నామని వెల్లడి
వర్సిటీలను తీర్చిదిద్దే సంకల్పం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు

అమరావతి : రాజకీయాలకు అతీతంగా విద్యారంగనిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యత ఇచ్చి, ర్యాంకింగ్స్ మెరుగుపర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఏపీలోని వర్సిటీలను

సీఎం రేవంత్ ను కలిసి చెక్కులు అందించిన చిరంజీవి

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఇటీవలే రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు దంచికొట్టాయి. వరదలు సంభవించాయి. పల్లెలు, పట్టణాలను ముంచెత్తాయి. చెరువులు, కుంటలు ఎక్కడికక్కడె తెగిపోయాయి. వరదనీరు జనావాసాల్లోకి పోటెత్తింది. ఈ వాయుగుండం ప్రభావంతో తెలంగాణ ఉత్తర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. అంచనాలకు మించిన స్థాయిలో వర్షపాతం నమోదైంది. ఖమ్మం నగరాన్ని మున్నేరు వాగు ముంచివేసింది. దాదాపుగా సగానికిపైగా ఖమ్మం నగరం వరద నీటిలో మునకేసింది. పలు కాలనీలు జలమయం అయ్యాయి. మహబూబాబాద్ జిల్లా కూడా వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్నది. పట్టాలు కొట్టుకుపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి ఇక్కడ. నిజామాబాద్, జగిత్యాల, ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, సూర్యాపేట, జనగామ, మంచిర్యాల్, హన్మకొండ, వరంగల్, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది అప్పట్లో. దక్షిణ తెలంగాణ ప్రాంతాలైన వికారాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాల ధాటికి అనేక చెరువులు, కుంటలు పొంగిపొర్లాయి. పలు చోట్ల రోడ్లు ధ్వంసం అయ్యాయి. వేల హెక్టార్లల్లో పంట నష్టం సంభవించింది. ఈ వరదల వల్ల మొత్తం 10 వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచనా వేసింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పలువురు ప్రముఖులు ముఖ్యమంత్రి సహాయ నిధికి భారీగా విరాళాలను ప్రకటించారు. సినిమా, పరిశ్రమలు, వ్యాపారం, ఐటీ.. వంటి దాదాపు అన్ని రంగాలకు చెందిన వాళ్లు సహాయనిధికి విరాళాలను ప్రకటించారు. తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి, ఆయన తనయుడు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ వేర్వేరుగా రెండు తెలుగు రాష్ట్రాలకు కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఏపీ, తెలంగాణకు 50 లక్షల రూపాయలు చొప్పున విరాళం ప్రకటించారు. ఇప్పుడా మొత్తంతో కూడిన చెక్‌ను చిరంజీవి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. 50 లక్షల రూపాయల మొత్తంతో కూడిన రెండు చెక్కులను ఇచ్చారాయన. ఒకటి తన తరఫున, ఇంకొకటి రామ్ చరణ్ తరఫున తీసిన చెక్కులివి. బంజారాహిల్స్‌లో రేవంత్ ఇంటికి వెళ్లి వాటిని అందజేశారు. తన నివాసానికి వచ్చిన మెగాస్టార్‌ను శాలువా కప్పి గౌరవించారు రేవంత్.

తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట
రాహుల్ గాంధీ తండ్రిది పెడతారా

మొదటి పేజి తరువాయి

అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తెలంగాణ స్వపరిపాలన సౌధం ముందు తుచ్ఛమైన, స్వార్థ రాజకీయాలకు తెరదీస్తారా? అని ధ్వజమెత్తారు. 'తెలంగాణ తల్లిని అవమానిస్తారా? తెలంగాణ ఆత్మతో ఆటలాడతారా? తెలంగాణ అస్తిత్వాన్నే కాలరాస్తారా? తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ఊపిరి తీస్తారా? తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తారా? తెలంగాణ మలిదశ పోరాట దిక్సూచిని దెబ్బతీస్తారా? తెలంగాణ అమరజ్యోతి సాక్షిగా ఘోర అపచారం చేస్తారా?' అని ప్రశ్నల వర్షం కురిపించారు. నాలుగు కోట్ల ప్రజల గుండెచప్పుడైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టవలసిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏమిటన్నారు. కాంగ్రెస్‌ను తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని హెచ్చరించారు.

భట్టివిక్రమార్క గారూ... ఈ సమస్యను పరిష్కరించండి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత కరెంట్ అన్నప్పుడు సుదీర్ఘంగా విద్యుత్ లేకుండా చేస్తారని ఊహించలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సూర్యాపేట జిల్లా మామిళ్లగూడెంలో '16 రోజులుగా కరెంట్ కట్' అని పత్రికలో వచ్చిన క్లిప్పింగ్‌ను కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇక్కడ పదహారు రోజులుగా కరెంట్ లేదని, పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయనను ట్యాగ్ చేశారు. ఈ గ్రామంలో విద్యుత్‌ను వెంటనే పునరుద్ధరించాలని భట్టివిక్రమార్కను కోరారు. విద్యుత్ అంతరాయాన్ని పరిష్కరించేందుకు 16 రోజులు తీసుకోవడం ఏ ప్రభుత్వానికీ సరికాదన్నారు.

రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై క్రిశాంక్

రాజీవ్ గాంధీ గారు ప్రధానిగా ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రి అంజయ్య గారిని బహిరంగంగా "బఫూన్" అని పిలిచారని, ఆ సమయంలో అంజయ్య గారు బహిరంగంగా ఏడుస్తూ కనిపించారని బీఆర్ఎస్ నేత క్రిశాంక్ ఇందుకు సంబంధించిన ఫొటోను ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అంతేకాదు, అదే నెలలో అంజయ్యను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించారని పేర్కొన్నారు. అలాంటి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయడమేమిటని ప్రశ్నించారు.

సీఎం మమతా బెనర్జీ ఆఖరి ప్రయత్నం సఫలం...

మొదటి పేజి తరువాయి

హత్యాచారం కేసులో సీబీఐ తాజా అరెస్టులతో సాక్ష్యాల ట్యాంపరింగ్‌ను ఎత్తిచూపుతోందని, అందుకే చర్చలలో పారదర్శకత అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. ఇవాళ సాయంత్రం 5 గంటలకు సీఎం మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు రావాలంటూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ ఈ-మెయిల్ పంపించారు. దక్షిణ కోల్‌కతాలో కాళీఘాట్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసానికి రావాలని ఆహ్వానించారు. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే వేదిక ఏదైనా అధికారిక లేదా పరిపాలనా ప్రదేశం అయితే బాగుంటుందని వైద్యులు సూచించారు. చర్చలు పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. హత్యాచారం ఘటనలో సాక్షాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారంటూ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వస్తుండడం, తాలా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అభిజిత్ మోండల్‌ను కూడా అరెస్టు చేసిన నేపథ్యంలో చర్చలు మరింత పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొన్నారు. చర్చలను కెమెరాలతో పూర్తిగా చిత్రీకరించాలని కోరారు. వీడియోగ్రఫీ చేయాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. కాగా చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయాలంటూ అంతకుముందు కోరినప్పటికీ.. ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నందున అది సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో వైద్యులు వెనక్కి తగ్గారు. ఇరు పక్షాలకు చెందిన వేర్వేరు వీడియోగ్రాఫర్లతో వీడియో రికార్డింగ్ చేయకపోయినా ఫర్వాలేదు... సమావేశం ముగిసిన వెంటనే జూనియర్ డాక్టర్లకు ప్రొసీడింగ్‌ల వీడియోను ఇవ్వాలని కోరారు. అయితే సుప్రీంకోర్టు అనుమతి తర్వాతే వీడియోలు అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే హామీ ఇచ్చింది. అంతేకాదు చర్చలకు వచ్చిన వారందరూ మినిట్స్ బుక్‌లో సంతకాలు చేయాలని కూడా వైద్యులు కోరారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కాగా చర్చలకు అంగీకరించినప్పటికీ చర్చల షెడ్యూల్, ప్రభుత్వం తరపున ఎవరెవరు హాజరవుతారనేది తెలియాల్సి ఉంది.

ఒకేరోజు 13,326 గ్రామసభలతో ప్రపంచ రికార్డుకెక్కిన ఏపీ

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 23న రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహించి కూటమి ప్రభుత్వం ప్రపంచ రికార్డుకెక్కింది. దీన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. సంబంధిత అధికారులు రికార్డు ధృవపత్రాన్ని తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. పంచాయతీరాజ్ మంత్రిగా జనసేనాని బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఈ ప్రపంచ రికార్డు నమోదు కావడం గమనార్హం.

చంద్రబాబుకు పవన్ కృతజ్ఞతలు

ఈ సందర్భంగా గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత నెల 23న 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించడంలో భాగస్వాములైన అధికారులు, స్థానిక సంస్థలు, ప్రతినిధులకు పవన్ అభినందనలు తెలిపారు. స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందని జనసేనాని తెలిపారు. హైదరాబాద్‌లోని పవన్ నివాసంలో సోమవారం ఉదయం వరల్డ్ రికార్డు యూనియన్ అధికారులు ఆయన చేతికి ధృవపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి కృష్ణతేజ కూడా పాల్గొన్నారు.

నిమమజ్జనం ఏర్పాట్లు పర్యవేక్షణపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

పర్యవేక్షణతో పాటు ప్రతీ గంటకు ఒకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అలెర్ట్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు. బ్లైండ్ స్పాట్స్, హాట్ స్పాట్లకు సంబంధించి రికార్డు మెయింటనెన్స్ చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

సాగర్ వద్ద నిమజ్జనాల కోలాహలం

హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాల కోలాహలం నెలకొంది. నెక్లెస్ రోడ్ వద్ద నిమజ్జనానికి గణనాథులు బారులు తీరారు . పీపుల్స్ ప్లాజా వద్ద నిమజ్జనాలు ఆలస్యంగా జరుగుతున్నాయి. పీపుల్స్ ప్లాజా వద్ద ఆరు క్రేన్లను మాత్రమే ఏర్పాటు చేయడంతో ఆలస్యంగా నిమజ్జనాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క విగ్రహం నిమజ్జనానికి మూడు గంటలకు పైగా సమయం పడుతోంది.

జీహెచ్ఎంసీ ఏర్పాట్లు

కాగా, రేపటి మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ తరఫున ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 160 గణేష్ టీమ్స్ పని చేస్తున్నాయి. నిమజ్జనానికి మొత్తం 15 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిమజ్జనానికి 10 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బంది పని చేయనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 73 వినాయక పాండ్స్, పెద్ద చెరువుల్లో జీహెచ్ఎంసీ నిమజ్జన ఏర్పాట్లు చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో 468 క్రేన్లు. హుస్సేన్ సాగర్ చుట్టూ 32 క్రేన్లు ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రేపటి నుంచి మూడు రోజులపాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

కేజ్రీవాల్ రాజీనామా చేస్తే.. ఢిల్లీ తదుపరి సీఎం ఎవరు..

మొదటి పేజి తరువాయి

మరి తదుపరి సీఎం ఎవరన్న చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో పార్టీలోని కొందరి పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. వారిలో వినిపిస్తున్న మొట్టమొదటి పేరు అతిశీ. కేజ్రీవాల్ జైలులో ఉండగా అన్నీ తానై పార్టీ వ్యవహారాలు చక్కదిద్దారు. ప్రభుత్వంలోని మొత్తం 14 విభాగాలకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. కేబినెట్ మంత్రుల్లో అత్యధిక విభాగాలు చూస్తున్నది ఆమెనే. విద్య, ఆర్థికం, ప్రణాళిక, పీడబ్ల్యూడీ, వాటర్, పవర్, పౌర సంబంధాలు వంటి శాఖలను అతిశీ నిర్వహిస్తున్నారు. ఎడ్యుకేషన్‌పై వేసిన స్టాండింగ్ కమిటీకి ఆమె చైర్ పర్సన్‌గానూ పనిచేశారు. బలమైన వాక్చాతుర్యం ఆమె సొంతం. వెరసి ముఖ్యమంత్రి పోస్టుకు పోటీపడుతున్న వారిలో ఆమె పేరు మొదటి వరుసలో ఉంది.

గోపాల్ రాయ్

ఢిల్లీ సీఎం రేసులో ఉన్న మరో నేత గోపాల్‌రాయ్. 49 ఏళ్ల గోపాల్‌రాయ్‌కు పార్టీలో అట్టడుగుస్థాయి నుంచి పనిచేసిన అనుభవం ఉంది. విద్యార్థి రాజకీయ అనుభవం కూడా ఆయన సొంతం. ప్రస్తుతం ఆయన పర్యావరణం, అడవులు, వన్యప్రాణి సంరక్షణ, అభివృద్ధి, సాధారణ పరిపాలన విభాగం మంత్రిగా కొనసాగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో జరిగిన కాల్పుల్లో ఆయన చేతికి గాయమైంది. ఢిల్లీలోని శ్రామిక-వర్గ సంఘాలతో ఆయనకు లోతైన అనుబంధం ఉంది. కార్మిక హక్కులలో ఆయన నేపథ్యం, పర్యావరణ సమస్యల పరిష్కారంలో ఆయన ప్రయత్నాల కారణంగా ప్రజల్లో ఆయనకు మంచి పేరు ఉంది. కాలుష్య నియంత్రణ నుంచి కార్మిక సంక్షేమం వరకు పలు ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంలో ఆయన అనుభవం ముఖ్యమంత్రి పోటీదారుల్లో ఒకరిగా మార్చింది.

కైలాశ్ గెహ్లోట్

ఢిల్లీ రాజకీయాల్లో కైలాశ్ గెహ్లోట్ ప్రముఖ వ్యక్తిగా ఉన్నారు. రవాణాశాఖ మంత్రిగా చక్కని పనితీరు ప్రదర్శించారు. ఆయన నాయకత్వంలో ఢిల్లీ ప్రభుత్వం బస్సు సర్వీసుల విస్తరణ, ఎలక్ట్రిక్ బస్సుల పరిచయం, రహదారి భద్రతను పెంపొందించే ప్రయత్నాలు జరిగాయి. నగరంలో రవాణా, మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంలో విజయవంతమయ్యారు. 50 ఏళ్ల కైలాశ్‌కు పాలనా వ్యవహారాల్లో మంచి పట్టుంది. భారీ ప్రాజెక్టుల నిర్వహణలో, బ్యూరోక్రటిక్ సమస్యలను పరిష్కరించడంలో ఆయనకు మంచి పేరుంది. పార్టీలోని సీనియర్ నేతల్లో ఒకరైన ఆయన కూడా సీఎం పదవి రేసులో ఉన్నారు.

సునీతా కేజ్రీవాల్

మాజీ అధికారి సునీతా కేజ్రీవాల్ కూడా భర్త అరవింద్ కేజ్రీవాల్ లానే ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్) మాజీ అధికారి. ఆదాయపన్ను శాఖలో రెండు దశాబ్దాలు పనిచేశారు. ఢిల్లీ, హర్యానా, గుజరాత్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన తర్వాత ఆయన కుర్చీలో కూర్చుని కేజ్రీవాల్ సందేశాలను ప్రజలకు చదివి వినిపించారు. ఢిల్లీ, రాంచీలలో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి ర్యాలీలలో పాల్గొన్నారు. ఆమె స్వతహాగా బ్యూరోక్రాట్ కావడంతో పలు సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించగలిగారు. వ్యవస్థలను అర్థం చేసుకోవడంలో నైపుణ్య ఉంది.

అడ్డుగా రాజ్యాంగ పరిమితులు

సునీత రాజకీయేతర నేపథ్యం, రాజ్యాంగ పరిమితులు ఆమె ముఖ్యమంత్రి కావడానికి అవరోధంగా ఉన్నాయి. పార్టీలో ఆమె సభ్యురాలు కాకపోవడంతో తొలుత ఆమె ఆప్‌లో చేరాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఒక స్థానం నుంచి పోటీ చేయాలి. అవేవీ లేకుండా సీఎం కుర్చీలో కూర్చున్నా ఆరు నెలల్లో ఎమ్మెల్యేగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అయితే, వచ్చే ఏడాది ఫిబ్రవరి 11తో ఢిల్లీ అసెంబ్లీ కాలపరిమితి తీరనుంది. దీంతో కాలపరిమితి ఆరు నెలల కన్నా తక్కువ ఉండడంతో ఆమె ఎమ్మెల్యేగా ఎన్నిక అవాల్సిన అవసరం వుండదు. అయితే, ఒకవేళ ఆమెకు సీఎం పదవిని కట్టబెట్టినా కుటుంబ రాజకీయాలు అని ప్రతిపక్షాలు దాడి చేసే అవకాశం కూడా ఉందన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతోంది. చూడాలి మరి.. ముఖ్యమంత్రి పదవి ఎవరికి దక్కుతుందో!

గవర్నమెంట్ స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు..

మొదటి పేజి తరువాయి

దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో గవర్నమెంటు స్కూళ్ల రూపురేఖలు మార్చే కార్యక్రమాలను రద్దుచేయడం ఎంతవరకు సమంజసమని ఎక్స్(ట్విట్టర్) వేదికగా ప్రశ్నలు గుప్పించారు. ముఖ్యమంత్రిగా 14 ఏళ్లకాలంలో చేయలేని పనులన్నీ ఐదేళ్లలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందన్నారు. నాడు-నేడు, ఇంగ్లీషు మీడియం, సీబీఎస్ఈ, ఐబీ వైపు అడుగులు, టోఫెల్, సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్, తరగతి గదుల్లో 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్, 8వ తరగతి వచ్చే సరికే ట్యాబుల పంపిణీ, విద్యాకానుక, రోజుకో మెనూతో గోరుముద్ద ఇలా పేద పిల్లల తలరాతలను మార్చే చదువులను అందించడానికి వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను తీసుకువచ్చిందన్నారు. ఇప్పుడు ఒక్కొక్కటిగా వీటిని రద్దుచేస్తూ వస్తున్నారని అన్నారు. గవర్నమెంటు స్కూళ్ల పిల్లలను ప్రైవేటు బాట పట్టించడానికి కుట్రను అమలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తమ పిల్లలకు మంచి చదువులు అందించడం కోసం తల్లిదండ్రులు వారి సొంతజేబు నుంచి ఎందుకు ఖర్చుచేయాలని ప్రశ్నించారు. గవర్నమెంటు స్కూలు పిల్లలు, అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు దేంట్లోనూ తక్కువ కాదని ఆయన అన్నారు. వీళ్లంతా తెలివైన వారు అని తెలిపారు. పైగా ప్రభుత్వ టీచర్లు లక్షలమంది పోటీపడే పరీక్షల్లో ఉత్తీర్ణులై, చక్కటి శిక్షణకూడా పొందినవారు ఉన్నారన్నారు. ప్రైవేటు స్కూళ్లలో ఉన్నవారికంటే గొప్పచదువులు చదివినవారు, గొప్పగా చదువులు చెప్పగలిగినవారు ఉన్నారని వెల్లడించారు. అలాంటి వారిని తక్కువగా చూసే మీ మనస్తత్వాన్ని ముందు మార్చుకోండి అంటూ పేర్కొన్నారు. పిల్లలకు కావాల్సింది వారిలో ఆత్మవిశ్వాసం నింపడం, సరైన శిక్షణ, పటిష్ట బోధన. టీచర్లకు అందించాల్సింది ప్రేరణ, ప్రోత్సాహం, ఓరియంటేషన్ అని జగన్ చెప్పుకొచ్చారు. గడచిన ఐదేళ్లలో ఈ దిశగా వారు ఎంతో ప్రయాణం చేశారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు వారిని నిరుత్సాహపరిచి, ఉద్దేశపూర్వకంగా ఎందుకు దెబ్బతీస్తున్నారని ప్రశ్నించారు. పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించే ఆయుధం చదువు మాత్రమేనంటూ సీఎం చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వెంటనే ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యంచేసే తప్పుడు పనులు మానుకోవాలన్నారు. గత సర్కారు తీసుకొచ్చిన సంస్కరణలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. గవర్నమెంటు స్కూళ్ల పిల్లలు ప్రపంచస్థాయి చదువులను చదువుకునే అవకాశాలను దెబ్బతీయకండి అంటూ సూచించారు. లేదంటే మీరు పేదప్రజల వ్యతిరేకులుగా, చరిత్రహీనులుగా మిగిలిపోతారని జగన్ ఎక్స్ వేదికగా అన్నారు.

'విమోచన' అనడానికి మీకున్న అభ్యంతరాలేంటి

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం అనేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ జంకుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాతీయ సమైక్యతా దినం అంటే.. ఇప్పటి రేవంత్ సర్కారేమో 'ప్రజా పాలన దినోత్సవం' అంటోంది. 'విమోచన' అనడానికి మీకున్న అభ్యంతరాలేంటి? ఏం అడ్డం వస్తుంది. పాతవస్తీ వరకే పరిమితమైన మజ్లిస్ పార్టీకి చెందిన ఓవైసీలకు అంతలా ఎందుకు భయపడుతున్నారు..? వారిని ప్రసన్నం చేసుకున్నేఉకు చరిత్రనే వక్రీకరిస్తారా..? నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలు ఇప్పటి తరానికి, భవిష్యత్ తరానికి తెలపద్దా..? రైతులు, కూలీలు, సబ్బండ వర్ణాలు ఏకమై కత్లుళ్లు, గొడ్డళ్లు, వడిసెళ్లు, బరిసెళు ్ల, బర్మారు తుపాకులు, రోకలిబండలతో ప్రాణానికి తెగించిన పోరాట చరిత్రను ఇప్పటి తరానికి తెలియకుండా ఎందుకు తొక్కుపెడుతున్నారు.. నాడు నిజాం హైదరాబా సంస్థానాన్ని స్వతంత్ర ఇస్లాం రాజ్యంగా మార్చాలని ప్రయత్నించలేదా..? కుదరని పక్షంలో పాకిస్తాన్ తోనైనా కలవాలని భావించలేదా..? కరుడుకట్టిన మతోన్మాది ఖాసి రజ్వీ రజాకార్లకు ఆయుధాలిచ్చి హిందువులపైకి ఉసిగొల్పిన చరిత్రను మర్చిపోయారా..? మనుషులను వరుసలో నిలబెట్టి తుపాకీతో కాల్చి చంపడాలు... చెట్లుకు కట్టి సామూహికంగా ఉరి తీయడాలు.. సజీవ దహనాలు.. మహిళలచే నగ్నంగా బతుకమ్మలు ఆడించడాలు.. హత్యలు, ఆత్యాచారాలు, అఘాయిత్యాలు, దోపిడీలు, దొమ్మీలు.. ఇవన్నీ ఇవన్నీ రజాకార్ల ఆకృత్యాలు కావా..? ' మా నిజాం రాజు తరతరాలు బూజు' అని దాశరథి అన్నది నిజం కాదా.. '' గోల్కొండ ఖిలా కింద నీ ఘోరీ గడ్డం కొడుకో నైజాము సర్కారోడా" అన్న పాటలు అమద్ధమా..? '' రాజు పేరిట అరాజకమునకు-జరిగిన పూజలు చాలింక- రక్కసితనముకు పిశాచవృత్తికి- దొరికిన రక్షణ చాలింక" అని కాళోజీ కవితలు రాసింది నిజాంకు వ్యతిరేకంగా కాదా.. మరి ఎందుకు వాస్తవాన్ని అంగీకరించేందుకు నిరాకరిస్తున్నారు..? దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ,, షోయబుల్లా ఖాన్, కొమురం భీం.. వంటి వారి పోరాటాలు ఈ తరం మరచిపోవాలా..? కొందరు విద్రోహ దినం అంటున్నారు.. ప్రజలను రాచి రంపాన పెట్టిన నిజాంను ఓడించడం విద్రోహమా..? ఇది విలీనం కాదు.. విద్రోహం కాదు.. మమ్మాటికీ విమోచనే.. ఏది ఏమైనప్పటికీ.. కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం నిర్వహించడం సంతోషమే.. ఇది బీజేపీ విజయం.. తెలంగాణ ప్రజల విజయం. హైదరాబాద్ సంస్థానంలో భాగమై ఇప్పుడు కర్నాటక, మహారాష్ట్రలో విలీనమైన జిల్లాల్లో.. అక్కడి ప్రభుత్వాలు అధికారికంగా విమోచన దినోత్సవాలు నిర్వహిస్తున్నాయి. కానీ ఇక్కడ మాత్రం అధికారిక భాగ్యం లేదు. దీనికి కారణం ఓటు బ్యాంకు.. సంతుష్టీకరణ రాజకీయాలు.. ఓవైసీకి భయపడడం.. సెప్టెంబర్ 17న అధికారిక విమోచన వేడుకల కోసం బీజేపీ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసింది.. 1998 నుంచే ఇందుకోసం ఉద్యమాలు చేశాం.. ప్రజలను చైతన్య పరిచి, మరుగున పడేసిన చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి తెలంగాణ విమోచన యాత్రలు చేశాం.. అమరవీరుల చరిత్రను వెలికి తీశాం.. చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించాం.. అమరధామాలు నిర్మించాం.. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో నాటి పాలకులు విస్మరించారు.. తెలంగాణ తెచ్చుకున్నాకయినా అధికారిక వేడుకలు నిర్వహించకుండామంటే.. అప్పటి సీఎం కేసీఆర్ నిరాకరించారు.. అదే కేసీఆర్ ఉద్యమ సమయంలో ' విమోచన దినోత్సవం' నిర్వహించరని అప్పటి ఉమ్మడి పాలకులను నిలదీశారు.. స్వయంగా ఆయనే సీఎం అయినా. మజ్లిస్‌కు భయపడి అధికారికంగా నిర్వహించలేదు.. అధికారిక వేడుకల కోసం తెలంగాణ విమోచన యాత్ర పేరిట నేను స్వయంగా తెలంగాణ వ్యాప్తంగా తిరిగి ఉద్యమాల్లో పాల్గొన్నా.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకున్నా సరే.. మేం అధికారిక వేడుకలు నిర్వహిస్తామని నరేంద్ర మోదీ గారు నిర్ణయం తీసుకున్నారు.. 2022లో తొలిసారి కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అధికారిక వేడుకలు నిర్వహించుకున్నాం.. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరులను స్మరించుకున్నారు.. వారి త్యాగాలను కీర్తించారు దేశం నడిబొడ్డన ఉన్న హైదరాబాద్ సంస్థానం రాజైన నిజాం.. ఈ ప్రాంతాన్ని స్వతంత్య ఇస్లామిక్ దేశంగా లేకుంటే.. పాకిస్తాన్‌తో కలపాలని భావించారు. దీనికి తోడు నియంతృత్వ నిజాం పాలనలో.. రజాకార్ల దారుణాలు, అరాచకాలు, ఆకృత్యాలకు ఇక్కడి ప్రజలు నలిగిపోతూ ఉండడంపై నాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కలత చెందారు. మంచిమాటలో నిజాంను దారికి తెచ్చేందుకు ప్రయత్నించారు.. నిజాం ససేమిరా అనడంతో ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్‌కు శ్రీకారం చుట్టారు.. జె.ఎన్.చౌదరి నేతృత్వంలో భారత్ సైనికులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగడంతో.. నిజాం సైన్య?ం, రజాకార్లు తోకముడిచారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలవడం పటేల్ పాత్ర గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.. మేమే సాయుధ పోరాటం చేశామని కమ్యూనిస్టులు గొప్పలు చెప్పుకుంటారు.. కానీ ప్రజలు ఎవరికి వారు.. స్వచ్ఛందంగా అందుబాటులో ఉన్న పనిముట్లనే ఆయుధాలుగా చేసుకుని నిజాం, రజాకార్లపై పోరాడారు. ప్రజలు స్వచ్ఛంద పోరాటాన్ని కమ్యూనిస్టులు హైజాక్ చేశారు. కమ్యూనిస్టులు నిజంగానే నిజాంకు వ్యతిరేకంగా పోరాడితే.. నిజాం లొంగిపోయాక కూడా భారత బలగాలలో ఎందుకు పోరాడారు..? అంటే వారి పోరాటం? నిజాంకు వ్యతిరేకంగా కాదు.. నిజాం నుంచి స్వాధీనం చేసుకొని రష్యాకు అనుబంధంగా ఇక్క

సిద్ధాంతమే ఊపిరిగా దేశంకోసం పనిచేస్తున్న బిజెపి కార్యకర్తలు

60లక్షల సభ్యత్వంతో అదరగొడతాం - బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి..

జిల్లాప్రతినిధి పెద్దపల్లి,**(నేటి శుభోదయ):** సిద్ధాంతమే ఊపిరిగా దేశహితమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అనుక్షణం తపిస్తున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లిలోని చందపల్లి, గణేష్ నగర్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, అత్యంత క్రమశిక్షణ గల పార్టీగా ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలను బిజెపి కలిగి ఉందని తెలిపారు. భరతమాత రక్షణలో సరిహద్దులోని సైనికుల వలే దేశంలోపల బిజెపి కార్యకర్తలు కాపలా కాస్తున్నారని అభిప్రాయపడ్డారు. అందువల్లనే బిజెపిలో చేరడానికి యువత ఆసక్తి కనబరుస్తున్నారని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో లక్షా యాభై వేలు, రాష్ట్ర వ్యాప్తంగా 60లక్ష సభ్యత్వాలు చేసి అదరగొడుతామని ధీమా వ్యక్తం చేశారు. సాహసోపేతమైన నిర్ణయాలతో మోదీ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని సంతోషించారు. అవినీతి, బందుప్రీతి, కుటుంబపాలనకు అతీతంగా బిజెపి పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ, నాయకులు పోల్సాని సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, కౌన్సిలర్ రాజం మహంతకృష్ణ, ఈర్ల శంకర్, గాదాసి సతీష్, జాపతి రాజేష్, పెంజర్ల రాకేష్, జనగామ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న చల్లా నారాయణ రెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**(నేటి శుభోదయ):** మహాదేవపూర్ మండల బీజేపీ యువనాయకుడు,బీజేపీ కార్యకర్త ఆదివారం సాయంత్రం మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఓటీపీ తీసుకుంటున్న సందర్భంగా అక్కడికక్కడే గుండెపోటుతో మరణించారు. వారి అంత్యక్రియల్లో భాగంగా రాజేందర్ అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పి, వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .అంతిమ యాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి సివిల్ అధికారి రాజేంద్రప్రసాద్ కు సన్మానం

పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సిహెచ్. స్వామి) **(నేటి శుభోదయ):** జాతీయ ఇంజనీర్స్ డే పురస్కరించుకుని సింగరేణి సంస్థలో సివిల్ అధికారి(డి,వై,ఎస్,ఈ) రాజేంద్ర ప్రసాద్ ని తమ కార్యాలయంలో ఆర్జీ3 కాంట్రాక్టర్స్ శాలువాతోసన్మానించారు. సింగరేణి కంపెనీ అభివృద్ధిలో ప్రధాన పాత్ర సివిల్ అధికారులదే అని కార్మికుల సంక్షేమానికి బొగ్గు ఉత్పత్తిలో వీరి యొక్క పాత్ర ఉంటుందని శాస్త్ర సాంకేతిక అభివృద్ధి నేటి ఇంజనీర్లదే, అని సామాజిక సంక్షేమనికీ బాటలు వేస్తూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలపాలన్నదే సివిల్ ఇంజనీర్ల తపన అని కాంట్రాక్టర్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ రామకృష్ణ,బెల్లం శ్రీనివాస్, రంజిత్,కాంట్రాక్టర్స్ మొలుమూరి శ్రీనివాస్,కొమ్ము కుమార్,ఉగ్గే కుమార్, హైదర్, సంపత్, ఆకుల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

లడ్డు దక్కించుకున్న బాబన్న..

రాజేంద్రనగర్**(నేటి శుభోదయ):** కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ గణేష్ మండపంలో ప్రతిష్టించిన గణనాధుని లడ్డును రాజేంద్రనగర్ జోన్ సాక్షి ఇంచార్జ్ బుడిగెల బాబురావు కైవసం చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధుని మండప నిర్వాహకులు ఆదివారం నిమజ్జనానికి తరలించారు ఈ సందర్భంగా సాయంత్రం మండప ఆవరణలో నిర్వహించిన పూజా కార్యక్రమం అనంతరం లడ్డు వేలం పాటను నిర్వహించారు ఈ లడ్డు వేలం పాటలో కాలాని నివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 55 వేల రూపాయలకు బాబురావు లడ్డును సొంతం చేసుకున్నారు ఈ సందర్భంగా మండపనిర్వాహకులు ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు. అనంతరం కలశం ను వేలం వేయగా బస్తి లోని భక్తుడు రమేష్ 15వేల రూపాయలు వేలం పాట పాడి దక్కించుకున్నారు. అనంతరం గణనాథుని నిమజ్జన ఊరేగింపును నిర్వహించారు భక్తి గీతాలు పాడుతూ నూత్యాలు చేస్తూ భక్తులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ పత్తి కుంటలో గణనాథుని నిమజ్జనం చేశారు

గణేష్ మహారాజ్ పూజలో శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి**(నేటి శుభోదయ):** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని శివాలయం నగర్ కాలనీలో నెలకొల్పిన శివశక్తి యూత్ గణనాధుని వద్ద బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్, శ్రీనివాస్ యాదవ్ విగ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బోస్ వెంకటయ్య,లింగం గౌడ్,కమిటీ సభ్యులు ఎంగలి యాదగిరి,ఉమాపతి గౌడ్,ఎంగలి రమేష్,కుకూడాలమురళి,పున్న దినేష్,మహేష్ నేత,తరుణ్ నేత,కుమార్ గౌడ్,రవి,తరుణ్ నాయక్,దినేష్,సందర్శ్ గౌడ్,శివచారి,ఆకాష్,శివ అరుణ్ నాయక్,మనోజ్,అక్షయ్, యశ్వంత్,శాంతన్,ప్రణీత్,శివమణి,హర్ష,ప్రకాష్,బంగారం,మణికంఠ,కార్తిక్ ,హరీష్,సాయికిరణ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

గ్రామసభ కార్యక్రమానికి ప్రపంచ స్థాయి గుర్తింపు అందుకోవడం ఆనందంగా ఉంది

పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** అధికారంలోకి వచ్చిన రోజు నుండి 100 రోజుల లోపే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను ప్రపంచ రికార్డ్ సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు "ప్రపంచ రికార్డ్" నెలకొల్పడం జరిగింది. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ లో ఆగస్టు 23వ తేదీన పంచాయతీ రాజ్ శాఖ నిర్వహించిన గ్రామ సభలను గుర్తించి, ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్ ను ఈ రోజు ఉదయం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో, వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ శ్రీ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలియజేయడం ఆనందంగా ఉంది. అధికారంలోకి వచ్చిన రోజు నుండి 100 రోజుల లోపే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను ప్రపంచ రికార్డ్

సాధించింది.రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు "ప్రపంచ రికార్డ్" నెలకొల్పడం జరిగింది. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ లో ఆగస్టు 23వ తేదీన పంచాయతీ రాజ్ శాఖ నిర్వహించిన గ్రామ సభలను గుర్తించి, ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్ ను ఈ రోజు ఉదయం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో, వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ శ్రీ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలియజేయడం ఆనందంగా ఉంది.

ఖమ్మం లో ఘనంగా ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆర్టీసీ కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కండి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి.

ఖమ్మం**(నేటి శుభోదయ):** ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య కార్మికోద్యమాలే శరణ్యమని, ఆర్టీసీ కార్మికులు సంఘాల ఐక్యతే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధ్యేయమని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రశెట్టి వెంకటేశ్వర్లు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ జరిగిన

సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ సంఘా లలో అనైక్యత లోపించిన నేపథ్యంలో అన్ని సంఘాలను ఐక్యం చేయడమే ధ్యేయంగా

"ఐక్యత పోరాటం" నినాదంతో 1979 సెప్టెంబర్ 16 న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భవించిందని అన్నారు.అనేక ఐక్య పోరాటాలలో అన్ని సంఘాలు ఐక్యంగా కలిసి పోరాడితేనే కార్మికుల సమస్యలు సాధించుకోవచ్చని,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావం,లక్ష్యాలు సాధించిన విజయాలను తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని కనీసం కార్మికుల కష్టాలను తెలుపుకోవడానికి,వారి పక్షాన పని చేసే కార్మిక సంఘాలను లేకుండా చేశారని అందుకనే జరిగిన ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది అని తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల గురించి చెప్పిన వెల్ఫేర్ బోర్డుల రద్దు,యూనియన్ల పునరుద్ధరణ,మరీ ముఖ్యంగా ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం తదితర అంశాలలో ఏ ఒక్క అంశాన్ని పరిష్కరించకపోగా మరలా యాజమాన్యానికి అనుకూలంగా ఉండే వెల్ఫేర్ బోర్డు లను బలోపేతం చేయడం వల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం తెలియజేశారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలకు పరిష్కారాలు సాధించాలంటే రాబోయే రోజుల్లో అన్ని సంఘాలు ఐక్యంగా మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు.రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు మాట్లాడుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అనేక ఉద్యమాల్లో కార్మిక ఐక్యత కు కారణమైందని మున్ముందు కూడా అందరం కలిసి మన హక్కులను సాధించుకోవడానికి ఐక్య పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోడిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్,ఎస్. రాము, బుడిగం శ్రీను,బి.నాగిరెడ్డి, సీనియర్ నాయకులుఆకుతోట(శ్రీనివాసరావు,రంగా రామారావు, జే.వెంకటేశ్వర్లు, జి.ప్రభాకర్, వి.రామయ్య, బి.శంకర్, వాసు, ఎం.వెంకటేశ్వర్లు, డీ.కే.మూర్తి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గాలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రతోనే భావితరాలకు చక్కని బాట

హైదరాబాద్**(నేటి శుభోదయ):** చరిత్రతోనే భావితరాలకు చక్కని బాట ఏర్పడుతోందని ప్రపంచ నలుమూలల నుంచి వచ్చి సమావేశంలో పాల్గొన్న చరిత్ర ప్రొఫెసర్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో రెండురోజుల పాటు జరిగిన పుదుచ్చేరి ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ ద్వితీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. చరిత్ర అంశాలను భావితరాలకు ఎప్పటికప్పుడు తెలియచేయాల్సిన బాధ్యత చరిత్రకారులపై ఉందని తెలంగాణా ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ లింబాద్రి పేర్కొన్నారు.అభివృద్ధికి

మూలం చరిత్ర అని చరిత్రను సక్రమంగా అధ్యయనం చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వావిధ్యాలయ మాజీ రిజిస్ట్రార్ పుంజుల అలేఖ్య, ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం ఆచార్యులు అడపా సత్యనారాయణ, లాక్ ఆఫ్ హెడేన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రపంచ హిస్టరీ కాంగ్రెస్ ప్రాంతీయ కార్యదర్శి,

ప్రొఫెసర్ సుధారాణి, చరిత్ర విభాగం ప్రొఫెసర్ చెన్నారెడ్డి, అంబేద్కర్ విశ్వవిద్యాలయ డీన్ వడ్డాణం శ్రీనివాస్, చరిత్ర విభాగం అధ్యక్షుడు దయాకర్లు ప్రశంగించారు. రెండోరోజు ముగింపు సమావేశంలో శ్రీలంక పేరడియన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రోహిత్ దశనాయకే, సిక్కిం యూనివర్సిటీ ప్రొఫెసర్ అనీరా, పశ్చిమ బెంగాల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నందితాబెనర్జీ, కేరళ కరైకుడి అలగప్ప యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సెలర్ రాజేంద్రన్, ఎగ్జి క్యూటివ్ మెంబర్, ప్రొఫెసర్ చలపతిరావు, విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలావతి, తదితరులు మాట్లాడుతూ మహోన్నతమైన వ్యక్తుల చరిత్రలను భావితరాలకు తెలియచేయాలంటే చరిత్ర సబ్జెక్టును కొనసాగించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశం కోసం పాటుపడిన వ్యక్తుల సాహసోపేత అంశాలను తెలియచేయాల్సిన బాధ్యత చరిత్ర అధ్యాపకులపై ఉందని, చరిత్ర లేనిదే దేశంలేదని అటువంటి చరిత్రను కొనసాగించాల్సి ఉందన్నారు.ఈ సందర్భంగా పలువురిని ఘనంగా సత్కరించారు. శ్రీలంక పెరిడియన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రోహిత్ దశనాయకే మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ సమావేశాలు పుదుచ్చేరి, హైదరాబాద్ లలో సందీప్ దాసరి బృందం విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ మూడో సమావేశాన్ని వచ్చే ఏడాది శ్రీలంకలో నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ దాసరి వందన సమర్పణ గావించారు.

దోరేపల్లి కోటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్

బురద రాజకీయాలు మానుకోవాలని బిఆర్ఎస్ కు హితవు

ఖమ్మం**(నేటి శుభోదయ):** నగరం 48వ డివిజన్ గణేష్ నగర్ కు చెందిన దోరేపల్లి కోటయ్య గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు కోటయ్య కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్ తదితరులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రభుత్వం తరఫునుండి ఆర్థిక సహాయం కూడా బ్యాంకులో జమ అయిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు తెలిపారు కోటయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా

ఉంటుందని హామీ ఇచ్చారు ప్రభుత్వం తరఫున చెందాల్సిన లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వరద బాధితులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి బాధితులకు అండగా ఉన్నారని వారు తెలిపారు ప్రభుత్వం నుంచి సకాలంలో బాధితులందరికీ సహాయం అందేలా



చర్యలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు దురదృష్టవశాత్తు గుండెపోటుతో చనిపోయిన కోటయ్య మరణాన్ని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ నేతలు బురద రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు ప్రభుత్వం సకాలంలో స్పందించి అన్ని చర్యలు తీసుకుంటునా బీఆర్ఎస్ నేతలు మాత్రం గుడ్డిగా ఆరోపణ చేస్తూ బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు బాధితులకు అండగా నిలవాల్సిన రాజకీయ నేతలు భయభ్రాంతులకు గురి చేసే ప్రకటనలు చేయటం ఆందోళన కు గురి చేయటం దురదృష్ట పరిణామ క్రమం అని పేర్కొన్నారు బిఆర్ఎస్ నేతలు ఇకనైనా వరద బాధితులను ఇబ్బంది పెట్టే తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయటం మానుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఖమ్మం నగరం ఓబీసీ సేల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్... 48 డివిజన్ అధ్యక్షుడు బోజడ్ల సత్యనారాయణ సాయికిరణ్ రామకృష్ణ శివ ఉపేందర్ నవీన తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో
ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం(నేటి శుభోదయ): ఈనెల 17న (తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఉదయం 8గంటలకు, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ ఉ టుందని తెలిపారు. కావున స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

విగ్నేశ్వరుని సేవలో డోకూరు ప్రభాకర్ రెడ్డి



తలకొండపల్లి(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భవాని మాత ఆలయంలో నెలకొల్పిన ఘననాథునికి, ఒకటో వార్డులోని ఘణనాథునికి, మూడో వార్డులోని ఘననాతునికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆహ్వానం మేరకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘననాథునతులను దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని దర్శించుకున్నావారు అర్చకులు జి శ్రీనివాసమూర్తి,గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ మల్లెకేడి అంబాజీ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, సి వెంకట్ రెడ్డి,ఏ వెంకటరెడ్డి, డి తిరుపతి రెడ్డి, బి నర్సింలు, ఎంఏ అజీజ్,ఎం అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బాస్,మారుతి, జి శేఖర్,బి ఆంజనేయులు,రాజేష్ గౌడ్,రమేష్,అజయ్,మల్లేష్, పి వేణు,అరుణ్ గౌడ్,రాజు,వెంకటయ్య,శంకర్,బి వినోద్,కుమార్,దేవేందర్, బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

ఆర్టీసీ అధికారులు ప్లీజ్ గమనించండి

కూనవరంవచ్చే ప్రతీబస్ రేఖపల్లి రావాలి అంతే

కూనవరానికి రేఖపల్లి కి 3 కిలోమీటర్ల దూరంమాత్రమే

వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ)సెప్టెంబర్16:-ప్లీజ్ ఆర్టీసీ అధికారులు వి.ఆర్.పురం,మండలప్రజల మొర ఆలకించండి.

కూనవరానికి,వి.ఆర్.పురం,మండలానికి కేవలం 3 కిలోమీటర్లుమాత్రమే!మూడు కిలోమీటర్లు మీరుకవర్ చేస్తే 60 గ్రామాల ప్రజలు మీసేవలను వినియోగించుకుంటారు.ఆర్టీసీ ఆదాయం పెరుగుతుంది. ప్రజల కష్టాలు తీరుతాయి.నిత్యం వందలాదిమంది ప్రజలు ప్రైవేటు వాహానాలను (మ్యాజిక్ లను) ఆశ్రయిస్తున్నారు.కొత్తగా ఏమీ కోరడం లేదు.కూనవరం వరకు వచ్చే ప్రతీ సర్వీస్ లను,రేఖపల్లి వరకు వచ్చేవిధంగా,విధి విధానాలు!రూపొందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ వారి
ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహం

నిమరజ్జనం ఊరేగింపులో వివిధ వేషధారణతో చిన్నారులు.

ఖమ్మం(నేటి శుభోదయ):పార్శిబంధం 21 డివిజన్ లో మట్టి గణేష్ 22వ వార్షికోత్సవం కమిటీ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్ మాట్లాడుతూపర్యావరణాన్ని

కాపాడుకోవడం మన అందరి భాధ్యత . ప్రజలందరూ,, యువకులు అందరూ మట్టి గణపతి ని పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి వినాయక చవితి సందర్భంగా ప్రజలకి మట్టి గణపతి . ఆ విగ్నేశ్వరుడు అందరికి ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాధించాలని కోరుతూ మట్టి గణపతి ఉయ్యాల గణపతి పూజా చేయడం జరిగింది . అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట్ , మందనరేష్ , మారం క్రాంతి , ఉదారపు వీరభద్రం , రంగా రామారావు , కమటం శ్రీనివాసరావు , ఉదరాపు ఉపేందర్ , మిరియాల పరుశురాం , దాసరి వంశీ , పిల్లలమర్రి తారక , పిల్లల మర్రి హరికృష్ణ , రంగ సునీల్ , ఉదరపు నగేష్ , పెండెం వెంకటరమణ , కల్లూరి లింగా చారి , ఉదరపు నగేష్ , ఉదారపు సాయి , మాణిక్యాల విప్లవ్ , మాణిక్యాల ఉదయ్ , చెరుకుపల్లి ఉప్పలయ్య , ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

విగ్నేశ్వరుని సన్నిధిలో యజ్ఞ హోమాలు

వెల్జాల్ బీసీ కాలనీ - వెల్జాల్ గ్రామం మహా గణపతి

తలకొండపల్లి (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం బిసి కాలనీ లో నెలకొల్పిన వినాయక మండపం దగ్గర వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు గణేశునికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది. విఘ్నేశ్వరుని పై భక్తితో నిరడి నరసింహ కుటుంబ సభ్యులు అర్చకులు యాదగిరి నరసింహయ్య శర్మ చే వినాయక మండపం ఆవరణలో యజ్ఞం హోమాలు

నిర్వహించడం జరిగింది.విగ్నేశ్వరుని కృపతో పాడిపంటలు కుటుంబ సభ్యులు పిల్లాపాపలు అందరూ ఆనందంగా ఉండాలని విగ్నేశ్వరుని వేడుకున్నారు. ప్రతిరోజు సాయంత్రం విఘ్నేశ్వరునికి పూజలు, భజన, కోలాటం,మహిళల బతుకమ్మ ఆటలతో స్వామివారినీ ఆనందింప చేయడం జరుగుతుంది,ఈ కార్యక్రమంలోనిరడి నరసింహ,పాండు, శ్రీనివాసులు,చంద్ర శేఖర్,రమేష్, కమిటీ సభ్యులు ఆంజనేయులు, శ్రీకాంత్,నరేష్,నందు,బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

జగన్ మానసికంగా డిస్టర్బ్ అయ్యాడు..
అందుకే పిచ్చిగా మాట్లాడుతున్నాడు...

- వరదల్లో చంద్రబాబు పాలన ఎలా ఉందో? ప్రజలు చూశారు!
- రాష్ట్రంలో ప్రజలకు ఐదేళ్లు నరకం చూపించిన జగన్..
- ముగ్గురు ఐపీఎస్ అధికారులు సస్పెన్షన్ నిర్ణయం పట్ల చంద్రబాబుకు అభినందనలు...
- వైసీపీ నాయకుల బురద రాజకీయాలను ప్రజలు ఛీ కొట్టారు...
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...

విజయవాడ (నేటి శుభోదయ): అధికారం పోయేసరికి జగన్ మానసికంగా డిస్టర్బ్ అయి. పిచ్చితో జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు విజయవాడలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు పాలన అంటే ఏమిటో ? ప్రజలందరి కి తెలిసిందని నాయకుడంటే ఏలా నడుస్తూ నడిపించే వారే ముఖ్యమంత్రి చంద్రబాబు అని ప్రజలు చంద్రబాబును అభినందిస్తున్నారని ఆయన తెలిపారు విజయవాడలో పది రోజులు పాటు చంద్రబాబు పరిపాలన ఎలా ఉందో ప్రజలందరూ చంద్రబాబుకు జై జైలు పలికారని ఆయన తెలిపారు వైసిపి నేతల బురద రాజకీయం చేయడాన్ని చూసి ప్రజలు ఛీ కొడుతున్నారని ఆయన అన్నారు వైసిపి హయాంలో వరదలు వస్తే వారం రోజుల తర్వాత జగన్ వచ్చేవారని విజయవాడ ప్రాంతం అంతా వరదలు మునిగిపోవడానికి పాపం జగన్ దేనని కాలువ కట్టల పైన మట్టిని కూడా వైసిపి నేతలు వదల్లేదని ఆయన విమర్శించారు జగన్ ప్రకటించిన కోటి రూపాయలు పరిహారం ఎవరికి ఇచ్చారో ఏ బ్యాంకులో వేశారో? జగన్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు జగన్ అసమర్ధ పాలన ఏంటో ప్రజలందరూ తెలుసుకున్నారని ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు జగన్ నరకం చూపించారని అందుకే వైసీపీకి ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని ఆయన అన్నారు. జగన్ చెబుతున్నట్టు చేపలకు ఈత నేర్పినట్టు ఉందని, చంద్రబాబును జగన్ విమర్శించడం సిగ్గుచేటని ఆయన అన్నారు విజనరీ నాయకుడు చంద్రబాబు అని చంద్రబాబు వరదల ప్రారంభం రోజు నుండి పది రోజులు పాటు చంద్రబాబు విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో బస్సులో బస చేసి. అర్ధరాత్రి సమయంలో నిద్రలు మాని వరద బాధితుల కోసం చంద్రబాబు శ్రామికుడుల్లా ఎంతో కష్టపడ్డారని ఆయన తెలిపారు బాధితులకు సహాయ చర్యలు అందుతున్నాయా ? లేదని అర్ధరాత్రి బాధితులను కలుసుకొని స్వయంగా వారితో మాట్లాడి వారి కష్టాలను చంద్రబాబు ఇచ్చారని ఆయన తెలిపారు చంద్రబాబును ఒక వరద బాధితురాలు అయ్యా ఎందుకు ఈ టైం లో వచ్చారు అని అడగగా నేను ఇంటికెళ్లి నిద్రపోను ఇంతమంది ప్రజలు బాధపడుతుంటే నేను ఎలా నిద్రపోతాను అని చంద్రబాబు అన్నారు వరదల్లో వేలాదిమంది చిక్కుకొని బాధపడుతున్నారని వారి కష్టాలు నాకు తెలుసునని చంద్రబాబు అనడంతో ఆ బాధితురాలు చంద్రబాబుకు నమస్కారాలు చేసి ఇలాంటి ముఖ్యమంత్రి ఈ సమయంలో ఉండటం మేము చేసుకున్న అదృష్టమని బాధితులు తెలిపారని ఆయన అన్నారు చట్టాన్ని చేతిలో తీసుకుని జగన్ చెప్పినట్టు తలకాయ ఊపి మా ఇష్టం వచ్చినట్టు చేద్దామనుకుంటే ఎవరికైనా ఇలాంటి సస్పెన్షన్ తప్పవని ఆయన అన్నారు చట్టాన్ని ఇష్టం వచ్చినట్టు చేతుల్లోకి తీసుకున్న ఐపీఎస్ సస్పెన్షన్ లో ప్రజలు స్వాగతిస్తున్నారని ఆయన తెలిపారు ఇలాంటి తప్పులు ఎవరు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు సహించరని ఆయన తెలిపారు ఆ ముగ్గురు ఐపీఎస్ ల ఉద్యోగం నుండి తొలగించాలని వారిని అరెస్ట్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు ముంబై సినీ నటి జత్వాని పట్ల క్రూరంగా వ్యవహరించిన ముగ్గురు ఐపీఎస్ ల ను సస్పెండ్ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు చంద్రబాబును అభినందిస్తున్నారని ఆయన తెలిపారు

వేస్టీ కంపోజ్ పిచికారీ చేస్తాం
దిగుబడి ఆశాజనకంగా ఉంటుంది
ఆరోగ్యానికి మేలు చేస్తుంది
ప్రముఖ రైతు మాదిరెడ్డి సత్తిబాబు

ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం

వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ)సెప్టెంబర్16:-ఆర్గానిక్ పద్ధతిలో వరి వంగడాన్ని వ్యవసాయం అభివృద్ధి చేస్తున్నామని,ప్రముఖ రైతు మాదిరెడ్డి

సత్తిబాబు,తెలిపారు.సోమవారం తనవ్యవసాయ క్షేత్రంలో ఆయన కొద్దిసేపు మాట్లాడారు.ఆర్గానిక్ పద్ధతిలోవ్యవసాయం చేయడం మాకేం కొత్తకాదు.కాకపోతే దిగుబడులు విషయంలో కొత్త పద్ధతులు,అలవర్చుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు.వరి నారుమళ్లు,దగ్గర నుండి జాగ్రత్తలు తీసుకోవాలి.వరినారుకు తెగుళ్లు లేకుండా చూడాలి.మందులు కాకుండా జీవామృతం,కాంపౌండ్,

పూర్వీకులు పొలంలో వాడే పద్ధతిలో పశువులపెంట తీసుకోవాలి.పొలంలోచాలా జాగ్రత్తలు తీసుకోవాలి.పొలంగట్టుకు,రెండు వైపులా గడ్డిలేకుండా చూసుకోవాలి.దమ్ము బాగా చేయాలి.నాటుపెట్టెముందు నుండి కలుపుమొక్కలులేకుండా జాగ్రత్తగా ఉండాలి.నాటుపెట్టిన 15 రోజుల తర్వాత ఆర్గానిక్ మందులు వాడుతూ ఉండాలి.పంటపొలంలో నీటినిల్వలు పరిశీలిస్తూ,వరిమళ్ళలో కాంపౌండ్ ఎరువులువేస్తూ,ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే మంచి

దిగుబడులు సాధించవచ్చన్నారు. వరిపొట్టదశలో సేంద్రియఎరువుల వాడకంవల్లదిగుబడులు,గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయనిఆయన స్పష్టంచేశారు.

వినాయక లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్న ముస్లిం సోదరులు

ఖమ్మం(నేటి శుభోదయ): స్థానిక 33వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ముస్లిం కుటుంబ సభ్యులు కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం ఐక్యత్వాన్ని చాటి చెబుతూ గత మూడు సంవత్సరాల నుండి దేవీ నవరాత్రుల్లో మరియు గణేష్ నవరాత్రుల్లో వేలంపాటలో పాల్గొని పాడుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఈసారి రెండు లడ్డు లను వేలం పాటలో పాడగా మూడవ లడ్డు ను తమ కుమారుడు షేక్.హనీఫ్ అయ్యాన్ పేరు తో లక్కీ డ్రా లో గెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు . ఎల్లవేళలా దేవుని అనుగ్రహం వారిపై ఉండాలని ఆశిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో ముస్లిం కుటుంబ సభ్యులు షేక్.లతిఫ్ , ఎస్ కే ఫిరోజ్ , ఎస్ కే యాకూబ్ , జానీ మరియు బాల గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ నిర్వాహకులు మణికంఠ , శ్వేతార్థ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సుగుణ , శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు . వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఖమ్మం ,నేటి శుభోదయం ,ప్రతినిధి ,కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో ఆగ్రి టెక్నాలజీ ఎక్స్ పో ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా

రైతాంగం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ చూసి ఆదునిక సాంకేతిక పరిజ్ఞానం తో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెలుసుకునే అవకాశం ఉంది.రైతులు కాలానుగుణంగా మారి అధిక దిగుబడులు వైపు సాగు పద్ధతులు ఉండేలా రైతులను సాంకేతికంగా చైతన్యం చేయడం కోసం పెద్ద నగరాలకే పరిమితమైన ఆగ్రి టెక్నాలజీ ఎక్స్ పో ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం లో ఏర్పాటు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యంత్ర పరికరాలు మేలైన విత్తనాలు ప్రదర్శన తో పాటు సుస్థిర వ్యవసాయం సేంద్రీయ వ్యవసాయం ఉద్యాన పంటల ప్రదర్శన మత్స్య పాడి పశువుల ప్రదర్శన ఏర్పాటు . రేపు ప్రజాపాలన వేడుకలు అనంతరం వ్యవసాయ సాంకేతిక ప్రదర్శన కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతాంగానికి పిలుపు ఇచ్చారు.

శ్రీ భవాని మాత దేవాలయంలో గణేష్నుని నిమజ్జనం
-ఉత్సాహంగా విగ్నేశ్వరుని నిమర్జనం

రంగారెడ్డి(నేటి శుభోదయ): జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఎస్,కాలనీ, భవాని మాత ఆలయంలో నెలకొల్పిన గణనాధుని నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్, శ్రీనివాస్ యాదవ్ హాజరై గణేష్ కి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.విగ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ ని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటిసి శ్రీనివాస్ మూర్తి,అంబాజీ,మాజీ సర్పంచ్ లు వెంకటయ్య,లింగం, విష్ణువర్ధన్,పోల చెన్నయ్య,గోపాలకృష్ణ,విజయ్ కుమార్, శ్రీనివాసులు,కృష్ణ,లింగం, శేఖర్,సుధాకర్, సంపత్,శేఖర్ ,రాఘవేందర్, సాయిరాం, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

మహా ముత్తారం మండలం లోని వివిధ గ్రామాలలోని
గణపతి మండపాలను దర్శించుకున్న చల్ల నారాయణరెడ్డి

ముత్తారం మండల ప్రతినిధి(నేటి శుభోదయ): మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, పెడగపల్లి, పెగడపల్లి తండా,మీనాజీపేట, గ్రామాలలో గణపతి యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు గణపతి మండపాలను సందర్శించి ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్న బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి వారి వెంట మహాముత్తారం బీజేపీ అధ్యక్షులు పూర్ణచంధర్, నాయకులు కల్వచర్ల రాజు, శ్రీకాంత్, సంపత్, రాజు, రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

గాత్రంతో శ్రీదేవికి ఘన నివాళి

మధురమైన గాయనిగా గుర్తింపు పొంది శారీరకంగా దూరమైన ఎందరో గాయని మణులకు మార్గదర్శకంగా నిలిచిన శ్రీదేవికి

విశాఖపట్నం జిలా(**నేటి శుభోదయ**): విశాఖకు చెందిన గాయకులు తమ గాత్రంతో ఘన నివాళులు అర్పించారు. శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అల్లూరు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన 'మదిదోచే మధుర గీతాలు' పండుగ కార్యక్రమం సంస్థ వ్యవస్థాపకుడు జేఎంఆర్ నెహ్రూ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకార చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కంచర్ల అచ్యుతరావు, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షుడు క్యాలు జనార్ధన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో గాయకులు కే. అమ్మాజీ రావు, రామ్మోహన్, సింగ్ అప్పారావు, సుధీర్, గింబలి జగదీష్ అధ్యక్షురాలు కందర్ప రాధ ఏయూ రమణి, శైలజ, మనుపల్ల, శ్రీదేవి, బ్యూటిషన్ రమణి, గౌరీ పాల్గొని 'నీ రూపమే నా మదిలోన తొలిగీతమై' పేరిట నిర్వహించిన సంగీత విభావరిలో పాటలు పాడి అలరించారు. ప్రముఖ సంఘ సేవకురాలు విజయరమణి, వ్యాఖ్యాత రాజేంద్ర ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): విశాఖపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు,తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ జన్మదిన వేడుకలు సోమవారం నియోజవర్గంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో కార్యకర్తలు పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా లాసెన్స్ బేకాలనీ విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ ను ఎంవీవీ సత్యనారాయణ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది వలే ఈ ఏడాది కూడా కార్యకర్తల సమక్షంలో నా జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు, నగర డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, గాజువాక పరిశీలకులు తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్లు అనిల్ రాజు,తిప్పల వంశీ రెడ్డి, జీలకర్ర నాగేంద్ర, అలుపన కనక రెడ్డి, చొక్కార శేఖర, నాగోతి భాష, వర్షం వెంకట్, నాగోతి రమేష్, పార్టీ శ్రేణులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాఖ-దుర్గ్ వందే భారత్ ను ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఈనెల 20 నుంచి రెగ్యులర్ సర్వీస్

విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): విశాఖపట్నం-దుర్గ్? వందేభారత్ ట్రైన్?ను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అంతే కాకుండా పలు వందే భారత్ రైళ్లకు మోదీ వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు.ఈ క్రమంలో విశాఖలో ప్రారంభించిన వందే భారత్ ట్రైన్?కు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జెండా ఊపారు. ప్రధాని నరేంద్ర మోదీ దుర్గ్-విశాఖపట్నం వందే భారత్ ట్రైన్?ను వర్చువల్‌గా ప్రారంభించారు. అంతే కాకుండా పలు వందే భారత్ రైళ్లకు మోదీ వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటికే విశాఖ- సికింద్రాబాద్, భువనేశ్వర్- విశాఖ, సికింద్రాబాద్- విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖ నుంచి ప్రయాణించే నాలుగవ ట్రైన్ అవుతోంది. దుర్గ్-విశాఖపట్నం వందే భారత్ దుర్గ్ నుంచి వారానికి 6 రోజులు (గురువారాలు మినహా) 05.45 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు 13.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖ-దుర్గ్ (20830) వందే భారత్ విశాఖ నుంచి వారానికి 6 రోజులు (గురువారాలు మినహా) 14.50 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు రాత్రి 22.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ నెల 20 నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది. విశాఖలో ప్రారంభమైన ట్రైన్: విశాఖ నుంచి రాయపూర్?కి వెళ్లే వందే భారత్ రైల్?ను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ సర్వీస్ తిరుగుతుందని అన్నారు. ఈ సర్వీస్?ను పార్వతీపురంలో నిలిపేందుకు కృషి చేశామని తెలిపారు. రైల్వే ద్వారా దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. ఇప్పటికే విశాఖకు 3 వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టామని వివరించారు. విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందే భారత్ దేశంలోనే పూర్తి కెపాసిటీతో నడుస్తున్న రైల్?గా నిలిచిందని అన్నారు. 14 లక్షల ఉద్యోగులు ఉన్న రైల్వేను అప్ గ్రేడ్ చేస్తున్నామని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలో విశాఖ రైల్వే జోన్?కి భూమి పూజ చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

40 వ వర్ధంతిలో అఖిలపక్ష పార్టీల నాయకులు నివాళులు

విశాఖ జిల్లా ప్రథమ కార్మిక నేత మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ పోతిన సన్యాసిరావు

విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం మల్కాపురం. గ్రామాండలి లో ఏరియాలో విశాఖ స్టీల్ ప్లాంట్ నిరమ్మెను జరిగినపుడు కల్లకమైనా పాత్ర చేసారు,విద్య, వైద్యం, సిటీ బస్లు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పన కోసం విశేషంగా కృషి చేసిన సిపిఐ నాయకుడు, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ పోతిన సన్యాసిరావు ఈ ప్రాంత ప్రజలు హృదయాలలో చిరంజీవిగా నిలిచిపోయారాని సోమవారం మల్కాపురం గ్రామాండలి లో సంయుక్త నిర్వాహణలో జరిగిన పోతిన 40 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన వక్తలు కొనియాడారు. సహకార రంగంలో పరోక్షంగా ఎందరికో ఉపాధి కల్పనకు, శాసనసభ్యులుగా రహదార్లు, పాఠశాలలు, మంచినీరు మొదలైన సౌఖర్యాల కల్పనకు కృషి చేశారని కొనియాడారు.కుమారడు పోతిన రాము, కరకుసత్తి రాజు సభ్యులు సన్యాసిరావు అభిమానులు పాల్గొన్నారు

ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ వారు బాధ్యతలు చేపట్టిన

100 రోజుల లోపే పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రపంచ రికార్డ్ సాధించింది.

రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు ప్రపంచ రికార్డ్ దక్కింది.

విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ లో ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభలను గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్ ను సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ వారికి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ శ్రీ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందచేశారు. హైదరాబాద్ లోని శ్రీ పవన్ కళ్యాణ్ వారి నివాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలిపారు.

ఏటికొప్పాక గ్రామంలో విస్తృతంగా పర్యటించిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీ సీ.ఎం రమేష్

- పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ సి.వి రాజు వారి తో మర్యాద పూర్వక భేటీ.
- బొమ్మలు చేసే కళాకారులను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకొనుట.
- గ్రామ దేవత బండిమాంబకు ప్రత్యేక పూజలు నిర్వహణ
- ప్రపంచవ్యాప్తంగా ఏటి కొప్పాక లక్క బొమ్మలకు ఒక ప్రత్యేక గుర్తింపు.
- ప్రధాని నరేంద్ర మోడీ వారి నివాసంలో మన ఏటికొప్పాక బొమ్మ ఉండటం మన అదృష్టం అంటూ వ్యాఖ్య.
- ఏళ్ళ తరబడి ఉన్న స్థానిక సమస్య రైల్వే క్రాసింగ్ గురించి త్వరలో మీరందరు శుభవార్త వింటారు అంటూ హామీ.
- బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి అంటూ గ్రామంలో బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీ సీ.ఎం రమేష్

విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామం లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సీఎం రమేష్ వారి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామానికి చెందిన శ్రీ సి.వి రాజు ఏటికొప్పాక బొమ్మల తయారీలో సంప్రదాయ పద్ధతిని పరిరక్షించినందుకు పద్మశ్రీ అవార్డును అందుకున్నా సందర్భంగా వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత సివి రాజు అనకాపల్లి జిల్లాకు గర్వకారణం అంటూ ప్రశంసలు కురిపించారు.అనంతరం గ్రామంలో లక్క బొమ్మల పరిశ్రమలో కళాకారులను ప్రత్యక్షంగా కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.బొమ్మలు తయారీ విధానం గురించి జాతీయ అవార్డు గ్రహీత శ్రీశైలపు చిన్నాయాచారి,రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత పెదపాటి శరత్ క్లుప్తంగా వివరించారు. సహజ సిద్ధమైన రంగులు,

స్థానికంగా లభించే అంకుడు కర్రతో ఏటికొప్పాక కళాకారులు ఎంతో అద్భుతంగా లక్క బొమ్మలు తయారు చేస్తాము అని తెలిపారు.కళాకారులు తయారు చేస్తున్న బొమ్మలను పరిశీలించి, వాటి తయారీ గురించి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వివిధ రుణాలపై ఆరా తీశారు. లక్కబొమ్మల తయారీ ద్వారా వచ్చే ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ దేవత బండి మాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామనికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు ఈ గ్రామానికి ఉంది అని ప్రధాని నరేంద్ర మోడీ వారు అనకాపల్లి వచ్చిన సందర్భంలో ఏటికొప్పాక బొమ్మ ను ఇవ్వడం జరిగిందని ప్రధాని నివాసంలో మన గ్రామ కళాకారులు తయారు చేసిన ఏటికొప్పాక బొమ్మ ఉండటం అదృష్టమని అన్నారు. గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని అదేవిధంగా ఎన్నికల్లో గ్రామస్తులు తెలిపిన సమస్యలు గురించి ఇప్పటికే ఒక నివేదిక తయారు చేశామని రైల్వే అండర్ పాస్ లేకపోతే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు కొరకై కచ్చితంగా త్వరలో ఒక శుభవార్త మీ అందరికీ చెబుతానని అలాగే దార్లపూడి గ్రామ రోడ్డు మరమ్మత్తు కొరకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు , ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ సురేంద్రమోహన్ , బివిఎస్ వర్మ, మరియు బిజెపి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర నిర్వహణ ...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

గణేశుని దయతో వరదల నుంచి బయటపడ్డాం

వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

సజావుగా వినాయక నిమజ్జనం జరిగేలా నిర్వాహకులు సహకరించాలి

గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి

ఖమ్మం(**నేటి శుభోదయ**): నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గాంధీ చౌక్ వద్ద నుండి నిర్వహించే గణేష్ శోభా యాత్రను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ,పట్టణంలో శోభాయాత్ర నిర్వహణ సంతోషదాయకంగా, వైభవోపేతంగా జరగాలని, వినాయకుని నిమజ్జనం సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. వినాయకుడి దయతో, కృపతో అనుకోని వరదలు వచ్చినప్పటికీ మనం బయట పడ్డామని, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులంతా క్షేత్ర స్థాయిలో ఉంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పునరుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన ఖమ్మం ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు అందించిన స్ఫూర్తి , సహకారం, శక్తితో ఖమ్మం పట్టణ అభివృద్ధికి విగ్నేశ్వరుడి దయతో శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి తెలిపారు. వినాయక చవితి ప్రకృతికి సంబంధించిన పండుగని, భవిష్యత్తులో ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయకులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోరారు. మట్టి వినాయకులను ప్రతిష్టించకపోతే నిమజ్జనానికి కూడా భవిష్యత్తులో ఉత్సవ కమిటీలు అనుమతించవద్దని, ప్రకృతి సంరక్షణలో గణేష్ ఉత్సవ కమిటీలు ముందుకు వచ్చి కఠినంగా ఉండాలని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన వినాయక చవితి వేడుకలు దేశ వ్యాప్తంగా విస్తరించాయని అన్నారు. సమాజంలోని పేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందినవారు, అన్ని వర్గాల ప్రజలు చేసుకునే పండగ అని, దీనికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశామని అన్నారు. మన జీవన విధానం సజావుగా కొనసాగడానికి ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు కల్గకుండా ఉండాలని, సమాజం భారత దేశంగా ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, ఈ కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపుకోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు. భవిష్యత్తులో గణేష్ శోభాయాత్ర మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేయాల్సి ఉన్న, సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం ప్రజలు ఎల్లప్పుడూ ఇదే విధంగా ఐక్యమత్యంతో అన్ని వర్గాల ప్రజలు ఉంటూ అభివృద్ధి సాధించాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి, ఇటీవల వచ్చిన భారీ వరదల నుంచి భగవంతుని ఆశీస్సులతో మన జిల్లా బయటపడిందని, వరదలు వచ్చిన సమయంలో బాధితులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో అందరం కలిసి పని చేశామని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు. విఘ్నాలు తొలగించే ఆ వినాయకుడుని ప్రజల జీవితాల్లో ఉన్న కష్టాలు, వరదల వల్ల వచ్చిన ఆపద నుంచి ప్రజలు పూర్తిస్థాయిలో బయటపడే విధంగా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమజ్జనానికి గణేషులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా

తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, ఎం.వి.పి పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.,

విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): సోమవారం సాయంత్రం ఎం.వి.పి పోలీసు స్టేషన్ ను సందర్శించిన సీపీ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన ఫిర్యాదుదారులతో అధికారులు మరియు సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరును స్వయముగా ఫిర్యాదుదారులతో మాట్లాడి తెలుసుకున్నారు ,

వారి సమస్యలను తెలుసుకొని, పోలీస్ స్టేషన్ నుండి వాటిని పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు, అనంతరం స్టేషన్ బయటా , లోపలా నిశితంగా పరిశీలించిన సిపి వారు స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ ఆవరణ మొత్తం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, స్టేషన్ తో పాటుగా మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనీ ఆదేశించారు, స్టేషన్ లోపల మొత్తం పరిశీలించిన సిపి స్టేషన్ నందు సిబ్బంది పనితీరును పరిశీలించారు, స్టేషన్ నందు ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు , సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అదేవిధముగా సిబ్బందికి కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొని ,ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు, క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యాటక ప్రదేశాలతో పాటుగా, తీరప్రాంతం ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు.

ఉరేసుకొని యువకుడు మృతి

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): కొయ్యూరు మండలం బట్ట పనుకుల సమీపంలో ఎన్ హెచ్ 516 రోడ్డు పనులకు వచ్చిన అస్సాం వ్యక్తి మృతి బట్టపనుకుల గ్రామసమీపంలో జీడితోటలో అస్సాం రాష్ట్రానికి చెందిన నజీబుల్ హుస్సేన్ అనే వ్యక్తి ఉరివేసుకుని మరణించాడు మే నెలలో హైవే పనులకు నిమిత్తం వచ్చిఉన్నాడని,ఆవ్యక్తి మరణాన్ని కి గల కారణం విచారించగా ప్రేమించిన అమ్మాయి తన ప్రేమను అంగీకరించడం లేదని తెలిసిందని కొయ్యూరు ఎస్ఐ తెలిపారు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ వద్ద శవపంచనామా పోస్టమర్టం నిర్వహించి మృతదేహాన్ని బంధు వులకు అప్పగించామని కొయ్యూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు

వందే భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర మేయర్

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): విశాఖపట్నం నగరాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు హై స్పీడ్ వందే భారత్ రైలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు సోమవారం ఆమె విశాఖపట్నం నుండి దుర్గ్ మధ్య వందే భారత్ రైలు ప్రారం భోత్సవ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానాయాల శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు,విశాఖ పట్నం పార్లమెంటు సభ్యులు భరత్,శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు,గణబాబు,విష్ణు కుమార్ రాజు,మాజీ శాసన సభ్యులు గొల్ల బాబురావు,విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, పోలీస్ కమిషనర్ తదితరులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాల మధ్య దూరాన్ని తగ్గిం చేందుకు ఈ హై స్పీడ్ రైలు ఎంతో ఉపయోగపడతాయని విశాఖపట్నం - దుర్గ్ ఈనెల 20వ తేదీ నుండి గురువారం మినహా ప్రతిరోజు విశాఖపట్నం నుండి మధ్యాహ్నం గంటలు 2.50 నిమిషాలకు బయలుదేరి రాత్రి గంటలు10.50 నిమిషాలకు దుర్గ్ చేరుతుందని అలాగే ఉదయం గంటలు 5.45 నిమిషాలకు దుర్గ్ లో బయలుదేరి మధ్యాహ్నం గంటలు 1.45 నిమిషాలకు విశాఖ చేరుతుందని తెలిపారు. ఈ రైలును నేడు ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ లో నమో భారత్ ర్యాపిడ్ రైలు పేరుతో ప్రారంభిస్తున్నారని వర్చువల్ గా నేడు విశాఖలో ఈ రైలు ప్రారంభించడం జరిగిందన్నారు.

ప్రమాదంలో సుమారు 35 లక్షల విలువ గల బోట్ పూర్తిగా కాలిపోయింది

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఆదివారం సముద్రంలో వేట చేస్తున్న వాసుపల్లి అప్పయ్యమ్మ (అనిల్ కెఎఫ్)గారి బోట్ నెం: IND-AP-V5-MM-495అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. బోట్ లో ఉన్న 5 గురు వేటకి వెళ్లిన మత్యకారులు సముద్రంలో దూకి సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు కాగా ప్రమాదంలో సుమారు 35 లక్షల విలువ గల బోట్ పూర్తిగా కాలిపోయింది, వీరు స్థానిక ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ వారిని కలిశారు, వారికి జరిగిన నష్టం గురించి వంశీకృష్ణ వారు తెలుసుకొని గవర్నమెంట్ అధికారులతో మాట్లాడి వారికీ నష్టపరిహారం ఇప్పిస్తాను అని హామీ ఇచ్చారు, అంతేకాకుండా తనవంతు గా కూడా బాధితులకు సహాయం చేస్తాను అని అన్నారు

5వ వార్డులో గణనాధుని పందిర్లలో అన్నసంతర్పణ కార్యక్రమాలు

అన్న సంతర్పణ లో పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేసిన కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): మధురవాడ : జీవీఎంసీ జోన్-2 మధురవాడ 5వార్డుల పరిధిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం గణేష్ నగర్, పరదేశిపాలెం,శారదానగర్, రాజీవ్ గృహకల్ప స్వతంత్రనగర్,ప్రాంతాలలో నిర్వహించిన భారీ అన్నసంతర్పణలకు 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లిహేమలత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసాదవితరణ నిర్వహించారు.ఈసందర్భంగా కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ..తొలి పూజ్యుడు గణనాథుడిని దర్శించుకుంటే ఎటువంటి ఆటంకాలు కలగవని అన్నారు.వార్డులో యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషమని, పదిమందికి ఆకలి తీర్చే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన ఆభగవంతుడు మనల్ని ఎల్లవేళలా కాపాడుతాడని తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత అగ్రస్థానంలో నిలుస్తు ముందుకు నడవాలని, అందుకు తమసహాయ సహకారాలు ఎప్పుడూ మెండుగా ఉంటాయని తెలియజేశారు,ముఖ్యంగా యువత తమ కాలనీల అభివృద్ధికి తోడ్పడాలని,సామాజిక సత్ప్రవర్తనతో.. మెలగాలని,స్థానిక యువతను కోరారు.వివిధ కాలనీల ప్రజలు గణనాధుని అన్నసంతర్పణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గడ్డి శ్రీను,నక్కన సూర్యప్రకాష్, బోర అప్పల సూరిబాబు రెడ్డి, వెంకట్ రెడ్డి, జనసేన అధ్యక్షులు దేవర శివ, సురేష్, బి శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ ,చక్రపాణి, ఆది, సంతోష్ ,శర్మ , సూరిబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ): కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని నవరాత్రులు పూజించి సోమవారం ఘనంగా నిమర్జనం వేడుకలు నిర్వహించారు. భక్తి శ్రద్దలతో గణనాథుని నవరాత్రి వేడుకలు మండపాలలో ఘనంగా నిర్వహించారు. ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, విజ్ఞములు తొలగిపోవాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఉండాలని మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజించారు. చిన్నారులు ప్రత్యేక వేషధారణలో అలరించారు. జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ ఆ విఘ్నేశ్వరున్ని ప్రతి వాడ వీధి భజన చేసుకుంటూ మహిళలు కోలాటం ఆడుకుంటూ ఊరేగింపు ఉత్సవాలు చేసి అనంతరం నిమజ్జనంచేశారు.

ఏపీలో విన్-విన్ విధానం - గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్?లో చంద్రబాబు

- రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానాలు అమలు చేయడం ద్వారా పలు ప్రాజెక్టులు సాధించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
- క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు ద్వారా క్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
- గుజరాత్?లోని గాంధీనగర్?లో జరిగిన గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్?లో చంద్రబాబు మాట్లాడారు.



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఏపీలో విన్-విన్ విధానంలో భూసమీకరణ జరుగుతుందని, సంస్థలకు అవసరమైన అనుమతుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అమరావతి/గుజరాత్: ఆవిష్కరణల విషయంలో కంపెనీలకు సహకారం అందిస్తామని, సౌర, పవన హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ (గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్)లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిపై భేటీలో పాల్గొని ప్రసంగించారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, ఆర్థిక సంస్కరణలకు ముందు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదన్నారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని, ప్రతి నలుగురు భారత ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగురాష్ట్రాల వ్యక్తి అని తెలిపారు. ఐటీ ప్రవేశపెట్టినప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రెవల్యూషన్ మొదలైందన్నారు. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవన్న సీఎం, విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రమోట్ చేయాల్సి ఉందన్న సీఎం, విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్ఈతో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలన్నారు. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలని, గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలని, మాన్యుఫాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను ప్రమోట్ చేయాల్సి ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ ప్లాంటుల ఏర్పాటుకు పెట్టుబడిదారులను ఆకర్షించాలన్నారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్దఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్?లో ఉత్తమ పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నామన్న చంద్రబాబు, వీటి ద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించామని గుర్తు చేశారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉందని, గ్రీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉందని తెలిపారు. నెడ్ క్యాప్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు.

సౌర, పవన హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు:

ఏపీలో విన్-విన్ విధానంలో భూసమీకరణ జరుగుతుందన్న సీఎం చంద్రబాబు, భూసమీకరణ సమయంలో మానవతా కోణంలో ఆలోచిస్తామన్నారు. భూసమీకరణకు ఒప్పించి సానుకూల వాతావరణం ఉండేలా చూస్తామని, కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో ముందు కెళ్తామని స్పష్టం చేశారు. సంస్థలకు అవసరమైన అనుమతుల ఏర్పాటుకు కృషిచేస్తామన్న సీఎం, సౌర,పవన హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. సహేతుకమైన ధరలకు భూమి లీజుకు ఇస్తామని తెలిపారు. అంతకుముందు గుజరాత్?లోని గాంధీనగర్? లో ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు కలిశారు. సాంకేతికతలో అగ్రగామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్, ఇప్పుడు ఇంధన రంగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి అవకాశాలపై చర్చించేందుకు సమావేశంలో పాల్గొన్నానని సీఎం తెలిపారు. ఇంధన రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం, ఆవశ్యకతలు వివరించటం ఎంతో ముఖ్యమన్నారు. సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వినియోగ విధానంలో ప్రాథమిక మార్పులు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. వీటన్నింటికీ 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ (గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్) ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్? సాంకేతికతలో అగ్రగామిగా ఉందన్న సీఎం చంద్రబాబు, రాష్ట్రం ఇంధన రంగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు.

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గంలో నడవాలి

ఆర్ జి -3. ఏ పి ఏ జీ.ఎం లు

పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సిహెచ్ స్వామి)(నేటి శుభోదయ): ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి 164 వ జయంతి సందర్భంగా రామగుండం-3 - అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం కార్యాలయము లో 'ఇంజనీర్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథులుగా లిరామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు

హాజరై సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలతో నివాళు లు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వారి నిరాడంబరత, భారత జాతి అభివృద్ధికి చూపిన అంకిత భావం వలన వారికి భారతరత్న బిరుదు లభించిందన్నారు . మన రాష్ట్రం లో మూసి నది వరదల నివారణ ఆయన పనితనమేనని ఆటోమేటిక్ వరద గేట్ ల వ్యవస్థ తో బాటు అనేక సివిల్ ఇంజనీర్ పనులే గాక ఆర్థిక పరమైన ఉత్తమ సలహాలను జాతి అభివృద్ధి కై అందించారు విశ్వేశ్వరయ్యఅన్నారు. గ్రామాలలో అనేక ఆవిష్కరణ లు జరుగుతున్నాయి. వారంతా ఇంజనీర్లే. గత 75 సంవత్సరాలలో భారత దేశం శాస్త్ర, సాంకేతిక, నిర్మాణ, మౌలిక వసతుల కల్పనలో, రక్షణ, అంతరిక్ష రంగాలలో శరవేగంగా పురోగాభివృద్ధి సాధించి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచింది. దీనిలో ఇంజనీర్ల పాత్ర అమోఘమని తెలియజేశారు. రవాణా, సమాచార వ్యవస్థ సరిగా లేని ఆరోజుల్లో తన కృషి ఎంతో విలువైన ప్రాజెక్టులను నిర్మించడం జరిగినదని, వారి జీవితం తరతరాలకు ఆదర్శణమని పేర్కొన్నారు.మనం కూడ జాతి అభివృద్ధి కి మన వంతు పాత్ర

నిర్వహించాలని అన్నారు. అనంతరం మైనింగ్ ఇంజినీర్ జి.రఘుపతి, సివిల్ ఇంజనీర్ ఎన్.రామకృష్ణ లను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్పోటు జీ.ఎంజి.రఘుపతి,ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ అధికారి ఐఈడి డి.జి.ఎం కే.చంద్రశేఖర్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సి హెచ్ పి డి జి ఎం కాశీ విశ్వేశ్వరరావు, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటి అధికారి షబ్బీరుద్దీన్, నాణ్యత అధికారి బి.వి. సత్య నారాయణ, ఐ టి అధికారిని ఆర్.రాజేశ్వరి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ లో బ్రహ్మ కుమారీస్ జాతీయ మీడియా సదస్సు

విజయ వంతం కావాలి

బ్రహ్మ కుమారీస్ సంస్థ సేవలు అమోఘం

మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ

విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): సీతమ్మ ధార బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని విశాఖ మాజీ డిప్యూటి మేయర్, టీడీపీ సీనియర్ నాయకుడు దాడి సత్య నారాయణ ప్రశంసించారు. విశాఖ బాలయ్య శాస్త్రి లే అవుట్ వద్ద గల సింధూర అతిథి గృహంలో బ్రహ్మ కుమారీస్ విశాఖ పట్నం మీడియా వింగ్ సర్వీస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ మౌంట్ అబూ లో జరిగే జాతీయ మీడియా సదస్సు ను విశాఖ జర్నలిస్టులు జయప్రదం చేయాలి అని కోరారు. పలు అంశాలు మీద అక్కడ శేషణ్లు జరుగుతాయి అన్నారు. విశాఖ పట్నం జర్నలిస్టులు ఈ సదస్సు విజయ వంతం చేయాలి అని కోరారు. తాను కూడా బ్రహ్మ కుమారీస్ సంస్థ బోధనలు అనుసరిస్తున్నాను అన్నారు. జర్నలిస్టుల యాత్ర విజయ వంతం అవ్వాలి అని ఆశాభావం వ్యక్తంచేశారు. బ్రహ్మ కుమారీస్ కేంద్రాలు ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లు తున్నాయి అని ప్రశంసించారు. అనంతరం నిర్వాహకులు ఆయనను, జాతీయ వినియోగదారుల మండలి చైర్మన్ సాయి రమేష్, నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి, ఇతర అతిథులను శాలువ జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. అలాగే, జర్నలిస్టుల దినోత్సవం వేడుకలు జరిగాయి. రాజస్థాన్ లో గల మౌంట్ అబూలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ముఖ్య కేంద్రంలో జాతీయ మీడియా సదస్సు జరుగుతుందని బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి తెలిపారు. ఆమె సోమవారం జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల 26 నుండి 30 వరకు జరగబోయే జాతీయ మీడియా సదస్సుకు విశాఖ జర్నలిస్టులు 32 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు ఆమె గుర్తు చేశారు. సదస్సులో దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత, మెడిటేషన్ వంటి అంశాలు మీద అవగాహన కల్పిస్తారని తెలిపారు. విశాఖలో గల ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ చానల్స్ మీడియా ప్రతినిధులను తీసుకు వెళ్తూన్నా మన్నారు. మానసిక, శారీరక దృఢత్వం కోసం సదస్సులో పలు సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. ఈ సదస్సులో రాజయోగ ధ్యానం, తదితర క్లాసులు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 27 న ఆరోగ్యకర - సంతోష కర సమాజం ఆధ్యాత్మిక సాధికారత - మీడియా పాత్ర అంశం మీద జాతీయ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28 న పాజిటివ్, నెగెటివ్ డ్యిమెన్షన్ ఆఫ్ సోషల్ మీడియా అంశం మీద ప్లీనరీ సెషన్ వుంటుందన్నారు. న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులకు పలు అంశాలు మీద సేషన్లు , వర్క్ షాపులు వుంటాయని తెలిపారు ఆధ్యాత్మిక ఉన్నతితో పాటు, క్రమశిక్షణ తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సెప్టెంబర్ 24 న విజయ నగరం మీడియా ప్రతినిధుల బృందం రైలులో రాజస్థాన్ బయలు దేరుతారని తెలిపారు. జర్నలిస్టులకు సెప్టెంబర్ 29 న అక్కడ పలు ప్రాంతాలకు సైట్ సీయింగ్ కూడా వుంటుందన్నారు. ప్రపంచ వింతల్లో ఒకటయిన బిల్వాడి దేవాలయం సందర్శనం వుంటుంది అన్నారు. సదస్సులో పాల్గొనే జర్నలిస్టులకు సర్టిఫికెట్ లు అందజేస్తాం అన్నారు. బ్రహ్మ చేత తపస్సు చేయించిన రాజస్థాన్ మౌంట్ అబూ పరమ శివుని ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందన్నారు. ఆధ్యాత్మిక భావాలు వుండే వారు అందరూ శివుడిని ఆరాధించాలి అని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శక్తి కేంద్రం బ్రహ్మకుమారీ సంస్థ పేరు గాంచిందన్నారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 142 దేశాల్లో ఆధ్యాత్మిక ప్రచారం చేస్తున్నారన్నారు. అక్టోబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు , విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు, టీడీపీ నేత దాడి సత్యనారాయణ వంటి ప్రముఖులు పాల్గొంటారు అని తెలిపారు. జాతీయ సదస్సులో పలు రిలాక్స్ విధానాలు బోధిస్తారు అన్నారు.

జాతీయ వినియోగదారుల మండలి చైర్మన్

సాయి రమేష్, మాట్లాడుతూ, మౌంట్ అబూ పరమ పవిత్ర పుణ్య క్షేత్రం అన్నారు. మీడియా సమావేశంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు సిద్ధు, మురళీకృష్ణ, సునీత, నారాయణ, భవాని, సత్యవతి, లావణ్య, పావని, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈశ్వరియ సేవలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంప్రదించుటకు ఫోన్ నెంబర్ 85558- 57990కు సంప్రదించాలని బ్రహ్మకుమారి రామేశ్వరి కోరారు.

ముంబై నటి కేసులో.. ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లపై సస్పెన్షన్ వేటు

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** రాష్ట్రంలోని ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ముంబయికి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీ అక్రమ అరెస్టు వ్యవహారంలో ముగ్గురు అధికారుల ప్రమేయం ఉన్నట్లు పలు అభియోగాలు వచ్చాయి. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, ఐపీఎస్ అధికారి విశాల్‌గున్ని, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణాలను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈ మేరకు కాదంబరి జత్వానీ కేసులో ముగ్గురు ఐపీస్ లను సస్పెండ్ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. జీఓ నెంబర్ 1590, 1591, 1592 లను కాన్ఫిడెన్సియల్ స్టేటస్ లో ఉంచింది. ఈ కేసులో సాక్షులు, సహచరులను ప్రభావితం చేయగల సామర్థ్యం వీరికి ఉందని, ఆధారాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని, అందులో భాగంగా ముంబయికి కూడా వెళ్లారని పేర్కొన్నారు. డీజీపీ నివేదికను పరిగణనలోకి తీసుకొని, ముగ్గురిని సస్పెండ్ చేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదివారం వేర్వేరు ఉత్తర్వులిచ్చారు. ప్రభుత్వ అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లొద్దని వీరిని ఆదేశించారు.

అవసరం అయితే ఆ ముగ్గురు ఎమ్మెల్యేలకు షాక్ ఇవ్వనున్న ముఖ్యమంత్రి

నామినేటెడ్ పోస్టుల భర్తీకి చర్యలు

చంద్రబాబు నాయుడు గుజరాత్ లో గాంధీ నగర్ పర్యటన అనంతరం రేపు లేదా ఎల్లుండి టీడీపీ ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఈనెల 20తో వందల రోజుల పాలన పూర్తి అవ్వడంతో, ప్రభుత్వం పాలన గురించి, ఎమ్మెల్యే పనితీరుపై ఎమ్మెల్యేలుగా గెలిచిన ఒక్కొక్కరి నుంచి రివ్యూ తీసుకోనున్న సీఎం చంద్రబాబు నాయుడు కొందరు ఎమ్మెల్యేల తీరుపై ఆగ్రహంతో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ మహిళా ఎమ్మెల్యే భర్త తీరుపై చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదులు పార్టీ కార్యకర్తలను పట్టించుకోకుండా వైసీపీ నాయకులను, కార్యకర్తలను వెంటపెట్టుకొని, తిరగడంపై తీవ్ర ఆగ్రహంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు లేదా ఎల్లుండి నామినేటెడ్ పదవులు భర్తీ చేసే అవకాశం.. ఇప్పటికే నామినేటెడ్ పదవుల ప్రక్రియ పూర్తి మొదటగా 18 కార్పొరేషన్ చైర్మన్లు విడుదల చేసే అవకాశం మిగిలిన నామినేటెడ్ పదవులు అన్ని దసరా లోపు పూర్తి ముగ్గురు ఎమ్మెల్యేల పని తీరుపై అసంతృప్తిగా ఉన్న చంద్రబాబు అవసరం అయితే ఆ ముగ్గురు ఎమ్మెల్యేలకు షాక్ ఇవ్వనున్న ముఖ్యమంత్రి.

పెళ్లి చేసుకున్న హీరో సిద్ధార్థ్, హీరోయిన్ అదితి రావు

విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): వనపర్తి జిల్లా శ్రీరంగాపురం లోని రంగనాయకస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య ఘనంగా వివాహం చేసుకున్నారు సిద్ధార్థ్, అదితి రావు.

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మాజీ ఐజీ రామకృష్ణపై చర్యలకు రంగం సిద్ధం - ఏపీ సర్కార్

ఈరోజు, రేపో ఉత్తర్వులు వెలువడే అవకాశం..

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** రిజిస్ట్రేషన్ శాఖలో అక్రమాలు.. స్టాంపులు.. ఓ సాఫ్ట్వేర్ కు సంబంధించి ఓ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా టెండర్ కట్ట పెట్టడం... 30 కోట్ల లబ్ధి చేకూరేలాగా చేయడం ... వైకాపా నేతలకు లబ్ధి చేకూరేలా అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం ..పలు ఆరోపణలు..

గంగమ్మ ఒడికి నీవు గణనాథ.....

రాజేంద్రనగర్**(నేటి శుభోదయ):** నవరాత్రి పూజలు ఘనంగా అందుకున్న గణనాధున్ని అంతే ఘనంగా భక్తులు గంగమ్మ ఒడికి చేర్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం శోభయాత్రగా వివిధ గణేష్ మండపాల నుంచి గణపతి విగ్రహాల ఊరేగింపు నిమజ్జనానికి తరలింది. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, రాజేంద్రనగర్, మైనార్దేపల్లి తదితర డివిజన్ ల లోని బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాధుల నిమజ్జన ఊరేగింపు శోభాయమానంగా నిర్వహించారు. నిర్వాహకులు.రాజేంద్రనగర్ భాగ్యనగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ పత్తి కుంటలో వినాయక నిమజ్జన ఉత్సవం విజయవంతమైంది. వేలాది విగ్రహాలు పత్తికుంటలో నిమజ్జనం అయినట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ వై. శ్రీధర్ తెలిపారు. అలాగే పల్లె చెరువు లో భారీగా స్థానిక ప్రాంతాల గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం చేశారు. ఇక గణేష్ నిమజ్జనం అంటేనే ట్యాంక్ బండ్, ట్యాంక్ బండ్ అంటేనే గణేష్ విగ్రహాలు నిమజ్జనం అనే ధోరణిలో యువత భారీ ట్రక్కులపై తమ తమ మండపాలలోని గణనాధులను తరలించడానికి సకల ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి నిమజ్జన ఊరేగింపు, అంతకుముందు లడ్డూల వేలంపాట నిర్వహించడానికి ఆయా మండపాల నిర్వాహకులు కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు.

మన్యం ధీరుడు చిత్రం విజయవంతం కావాలి

ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్

ఈనెల 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదల

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం: ఈనెల 20వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న 'మన్యం ధీరుడు' చిత్రం విజయవంతం కావాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. అల్లూరి సీతారామరాజు జీవిత కథతో ఆర్.వి.వి.సత్యనారాయణ తెరకెక్కించిన మన్యం ధీరుడు చిత్రం విడుదల నేపథ్యంలో నగరంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పిల్లలు, యువత ఈ చిత్రాన్ని చూడాలని పిలుపునిచ్చారు. ఈ రోజుల్లో సినిమా తీయాలంటే ఒక సాహసమని.. అటువంటిది ఆర్ వి వి సత్యనారాయణ హీరోగా, దర్శకుడుగా, గాయకుడిగా ఈ చిత్రంలో విభిన్న పాత్రలు పోషించారన్నారు. ఆయన ఆహార్యం కూడా అల్లూరి సీతారామరాజు పాత్రకు సరిగ్గా సరిపోయిందన్నారు. మన్యం ధీరుడు ట్రైలర్ అద్భుతంగా ఉందని.. సినిమా కూడా అద్భుత విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కు అభినందనలు తెలియజేశారు.

స్ఫూర్తి ప్రదాత అల్లూరి సీతారామరాజు

తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్

అల్లూరి సీతారామరాజు యువతరానికి స్ఫూర్తి ప్రదాత అని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడిన స్వతంత్ర సమరయోధుడుగా చాలామందికి తెలుసు అన్నారు. కానీ అల్లూరి మంచి వైద్యుడు అని, ఉపాధ్యాయుడు అని రామ్ వెల్లడించారు. ఈ అన్ని విషయాలు కూడా 'మన్యం ధీరుడు ' చిత్రంలో ఆర్ వి వి సత్యనారాయణ చూపించారన్నారు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రం లాగే మన్యం ధీరుడు కూడా సూపర్ హిట్ అవుతుందని ఆకాంక్షించారు. చిత్ర దర్శకుడు, హీరో ఆర్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని.. స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో, అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో మన్యం వీరుడు చిత్రం తీశామన్నారు. రంగశాయి నాటక

గ్రంథాలయం బాదం గీర్ సాయి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పాత్ర మీకు బాగుంటుందని చెప్పి ఇచ్చిన ఏకపాత్రాభినయంలో మెప్పించిన ఆర్ వివి సత్యనారాయణ సినిమా తీయడం అభినందనీయం అన్నారు. అందరూ సినిమా చూసి ఆదరించి సినిమా ప్రయత్నానికి ప్రోత్సాహం ఇద్దాం అని పిలుపునిచ్చారు. కాంద్రేగుల ఆదినారాయణ డిస్ట్రిబ్యూటర్ గా ఈ సినిమాని 50 ప్రదర్శనలు జరిగేలా విజయం ఇవ్వాలన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాంద్రేగుల ఆదినారాయణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా తీయడం కష్టం అన్నారు. ఈ తరానికి అల్లూరి కథను అద్భుతంగా తీసి ఆర్ వి వి అందించారన్నారు. ఈ చిన్న సినిమాను అదరించి అందరూ విజయవంతం చేయాలన్నారు. బిల్డర్ సునీల్ మాట్లాడుతూ ఆర్ వి వి తీసిన ఈ సినిమా వ్యాపారంగా కాకుండా అల్లూరి కథతో ప్రజా చైతన్యం తెచ్చేలా ఉందని అన్నారు. అల్లూరి కథతో పాటు స్ఫూర్తి దాయక అంశాలు సినిమాలో చాలా ఉన్నాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డు హోల్డర్ కోరుకొండ రంగారావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన సమావేశంలో మీడియాకు కూడా ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లుగా నిర్మాత, అల్లూరి సీతారామరాజు పాత్రధారి, గాయకుడు, స్టన్ట్, ఆహార్య రూపకల్పన, లోకేషన్స్, దృష్యీకరణ లోనూ ముఖ్య భూమిక వహించిన ఆర్ వి వి సత్యనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశీ బాబు తదితరులు పాల్గొన్నారు.

అమ్మో.. ప్లాస్టిక్ భూతం!

ప్రపంచాన్ని కమ్మేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి..

ఏటా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల విడుదల

ఇందులో రీసైక్లింగ్‌కు నోచుకోని 5.21 కోట్ల టన్నులు

వీటిలో 18 శాతం భారత్ నుంచే..

ఏటా భారత్‌లో 93 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు

చైనా కంటే భారత్‌లోనే అత్యధిక ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి

లీడ్స్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి

అమరావతి: భారత్‌ను ప్లాస్టిక్ భూతం భయపెడు తోంది. విచ్చలవిడి వినియోగంతో కాలుష్యం కమ్మేస్తోంది. జనాభాతో పాటు ప్లాస్టిక్ వాడకం పెరుగుతుండటంతో ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఫలితంగా ప్రపంచంలోనే ప్లాస్టిక్ ఉద్గారాలకు భారత్ నిలయంగా మారుతోంది. నేచర్ జర్నల్‌లో ప్రచురించిన లీడ్స్ విశ్వవిద్యాలయ (ఇంగ్లడ్) బృందం అధ్యయనం ప్రకారం సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సౌకర్యాలు లేకపోవడంతో అత్యంత ఎక్కువ ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేస్తున్న దేశాల జాబితాలో చైనాను దాటుకుని భారత్ అగ్రస్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఏటా ఉత్పత్తి అవుతున్నాయి. వీటితో 2 లక్షల ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌ను నింపొచ్చని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. అయితే 5.21 కోట్ల టన్నుల వ్యర్థాలు రీసైక్లింగ్ కాకపోవడంతో ఎక్కువ భాగం పర్యావరణంలోకి ప్రవేశించి కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తున్నట్టు నివేదిక చెబుతోంది. ఇందులో దాదాపు ఐదో వంతు (18 శాతం) భారత్ నుంచే వస్తుండటం గమనార్హం. ఈ క్రమంలోనే చైనాలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా వస్తున్నప్పటికీ అక్కడి రీసైక్లింగ్ వ్యవస్థ ద్వారా వాటిని నియంత్రిస్తున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. దక్షిణాసియా, సబ్-సహారా ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాల్లోనే ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా ఉన్నట్టు పరిశోధకులు గుర్తించారు. భారత్ తర్వాత నైజీరియా, ఇండోనేషియా, చైనా ప్లాస్టిక్ ఉద్గారాల్లో పోటీపడుతున్నాయి. యూకే మాత్రం 4 వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలతో 135వ ర్యాంకు పొందింది.

ఏటా వివిధ దేశాలు ఉత్పత్తి చేస్తూ నిర్వహణకు నోచుకోని ప్లాస్టిక్ వ్యర్థాలు (లక్షల టన్నుల్లో)

ఆరోగ్యానికి ముప్పు

ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాస్టిక్ కాలుష్య కారకాలకు కారణం అవుతోంది. జనాభా పెరుగుదలకు తోడు ఆదాయ వనరులు పెరగడంతో విలాసాల జీవితం దగ్గరవుతోంది. ఫలితంగా ఎక్కువ వ్యర్థాలు బయటకొస్తున్నాయి. దీంతో దేశంలో వ్యర్థాల నిర్వహణను చేపట్టడం సవాల్‌గా మారింది. దేశంలో డంపింగ్ యార్డుల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. ఇక్కడ సగటున ప్రతి వ్యక్తి రోజుకు 0.12 కేజీల వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అయితే, దేశంలో 95 శాతం వ్యర్థాలను సేకరిస్తున్నట్టు చెబుతున్నప్పటికీ.. వీటిలో గ్రామీణ ప్రాంతాలు, విచ్చలవిడిగా తగలబెడుతున్న వ్యర్థాలు, అనధికారికి రీసైక్లింగ్‌లోని వ్యర్థాలను లెక్కించడం లేదని అధ్యయనం పేర్కొనడం గమనార్హం. మరోవైపు ప్లాస్టిక్‌ను బహిరంగంగా కాల్చడం ద్వారా కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత రసాయనాలు విడుదల అవుతున్నాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కేన్సర్ సహా అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది.

20 దేశాల నుంచే 69 శాతం వ్యర్థాలు

ప్రపంచంలో 69 శాతం వ్యర్థాలు 20 దేశాల నుంచే వస్తున్నట్టు అధ్యయనం నమోదు చేసింది. ఇందులో 4 తక్కువ ఆదాయ, 9 తక్కువ మధ్య ఆదాయ, 7 ఉన్నత మధ్య ఆదాయ దేశాలున్నాయి. అధికాదాయ దేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి రేటు ఎక్కువగా ఉంది. మరోవైపు ప్రపంచంలో రీసైక్లింగ్ చేయని ప్లాస్టిక్‌లో దాదాపు 43 శాతం చెత్తగా మారి పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది. అయితే.. అత్యంత ప్లాస్టిక్ ఉద్గారాలను విడుదల చేస్తున్న దేశాల్లో చైనా నాలుగో స్థానంలో ఉంటే.. అక్కడ సగటున రోజులో ఒక వ్యక్తి ఉత్పత్తి చేస్తున్న వ్యవర్థాలు తక్కువగా ఉండటంతో 153వ స్థానంలో నిలిచింది. ఈ విషయంలో భారత్ 127వ స్థానంలో ఉంది.

జగన్ పాలనలో తలసరి ఆదాయం భారీగా పెరుగుదల

- గత ఐదేళ్లలో రూ.88,448 పెరిగిన రాష్ట్ర తలసరి ఆదాయం
- గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పెరుగుదల రూ.60,128 మాత్రమే
- బాబు పాలనలో చివరి ఏడాది రూ.1,54,031గా ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయం..
- జగన్ పాలన(2023-24)లో రూ.2,42,479కి పెరుగుదల
- వైఎస్ జగన్ పాలనలో జాతీయ సగటును మించి పెరుగుదల
- 2023-24 దేశ ఆర్థిక వ్యవస్థ గణాంకాల నివేదికలో ఆర్‌బీఐ వెల్లడి

అమరావతి: కోవిడ్ సంక్షోభం వెంటాడినా.. నవరత్నాల పథకాలతో ప్రజలకు అండగా నిలిచి రాష్ట్ర ఆదాయం పెరగడానికి నాటి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేష కృషి చేసింది. దాని ఫలితంగా ఐదేళ్ల జగన్ పాలనా కాలంలో రాష్ట్ర తలసరి ఆదాయం భారీగా పెరిగింది. ఈ విషయం 2023-24 దేశ ఆర్థిక వ్యవస్థ గణాంకాలతో ఆర్‌బీఐ హ్యాండ్ బుక్‌లో స్పష్టమైంది. శుక్రవారం విడుదలైన ఆ హ్యాండ్ బుక్‌లో గత పది సంవత్సరాల్లో వివిధ రాష్ట్రాల్లో తలసరి ఆదాయం పెరుగుదల వివరాలను ఆర్‌బీఐ వెల్లడించింది. గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలన కన్నా వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలోనే రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువగా పెరిగినట్లు ఆర్‌బీఐ పేర్కొంది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు చంద్రబాబు పాలనలో తలసరి ఆదాయం రూ. 60,128 మాత్రమే పెరిగింది. అదే 2019-20 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు వైఎస్ జగన్ పాలనలో తలసరి ఆదాయం రూ. 88,448 పెరిగిందని ఆర్‌బీఐ గణాంకాలు చెబుతున్నాయి.

చంద్రబాబు పాలనను తలదన్నేలా

గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలన కాలాన్ని తలదన్నేలా.. వైఎస్ జగన్ పాలన కాలంలో ప్రతి ఏడాది కూడా జాతీయ సగటు తలసరి ఆదాయాన్ని మించి రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుదల నమోదైంది. 2019-20లో దేశ జాతీయ సగటు తలసరి ఆదాయం రూ. 1,52,504 ఉండగా.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అది రూ. 2,14,951కు చేరింది. ఇదే సమయంలో 2019-20లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 1,60,341 ఉండగా 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి అది రూ. 2,42,479కు చేరింది.

జీవన ప్రమాణాలు పెరిగిన ఫలితంగా..

ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయనడానికి, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందనడానికి తలసరి ఆదాయం కొలమానంగా నిలుస్తుంది. రాష్ట్రం లేదా ప్రాంతం మొత్తం ఆదాయాన్ని అక్కడి జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది. రాష్ట్ర జనాభా ఆర్థిక శ్రేయస్సును తలసరి ఆదాయం సూచిస్తుంది. తలసరి ఆదాయం పెరిగింది అంటే ప్రజలు వస్తువులు, సేవలపై ఖర్చు చేయడానికి ఎక్కువ డబ్బును కలిగి ఉన్నట్లు అర్థం. ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతం అభివృద్ధికి కొలమానం కూడా తలసరి ఆదాయం పెరుగుదలే. కోవిడ్ సమయంలో వ్యవసాయంతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అలాగే వివిధ వర్గాల ఆదాయ మార్గాలను పెంచేందుకు, ఆయా రంగాల్లో ఆర్థిక కార్యకలాపాలు సజావుగా సాగేందుకు తగిన వాతావరణాన్ని కూడా ఆనాటి ప్రభుత్వం కల్పించింది. ప్రజల చేతుల్లోకి డబ్బులు చేరవేస్తేనే ఆర్థిక రంగానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో నవరత్నాల పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదును బదిలీ చేసింది. ఫలితంగా రాష్ట్ర తలసరి ఆదాయంలో భారీగా పెరుగుదల నమోదైంది. అంతే కాకుండా గత ఐదేళ్లలో దేశ జాతీయ సగటు తలసరి ఆదాయాన్ని మించి రాష్ట్ర తలసరి ఆదాయం పెరిగింది. కోవిడ్ లాంటి సంక్షోభాలు లేకపోయినా చంద్రబాబు 2014-15 నుంచి 2018-19 వరకు ఐదేళ్ల పాలనలో రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుదల తక్కువగానే ఉంది.

కేరళలో మరో నిఫా మరణం

మలప్పురం : కేరళలో మరో నిఫా మరణం నమోదు అయింది. వంతూరులోని తిరువల్లి పంచాయతీలో నిఫా సోకి యువకుడు మృతి చెందాడు. ఈ నేపథ్యంలో పంచాయతీలోని 4, 5, 6, 7 వార్డులు, మంపట్ పంచాయతీలోని 7వ వార్డులను కంటైన్‌మెంట్ జోన్‌లుగా జిల్లా కలెక్టర్ వీఆర్ వినోద్ ప్రకటించారు. ఈ ప్రాంతాలకు ప్రోటోకాల్ ప్రకారం పరిమితులు ఉంటాయని, ఈ వార్డుల్లో నిర్వహించే ప్రవక్త దినోత్సవాన్ని మరో రోజుకు వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేనప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని జిల్లా కలెక్టర్ అభ్యర్థించారు. ఆగస్ట్ 23న బెంగళూరు నుంచి ఇంటికి వచ్చిన యువకుడు.. బెంగళూరులో కాలికి గాయం కావడంతో ఆయుర్వేద చికిత్స కోసం ఇంటికి వచ్చాడు. ఈ సమయంలో అతనికి జ్వరం వచ్చిందని వాండూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. జ్వరం తగ్గకపోవడంతో ఈ నెల 5న పెరింతల్మన్నలోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

గుజరాత్‌లో 'ఎక్స్‌పో' ప్రారంభం..

చంద్రబాబుతో ముచ్చటించిన మోడీ!

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ నుంచి భారత్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో ప్రధాని మోడీ గ్లోబల్ ఎన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్, ఎక్స్‌పో రాష్ట్ర రాజధాని గాంధీనగర్‌లో ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగనుంది. అయితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఈ సదస్సుకు హాజరయ్యారు. అయితే, ఎక్స్ పో ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ..చంద్రబాబు అప్యాయంగా పలకించారు. చంద్రబాబుతో చేయి కలిపి కాసేపు ముచ్చటించారు. వీరి సంభాషణను అక్కడున్న వారంతా ఆసక్తిగా గమనించారు.ఈ వేడుకకు గుజరాత్ సీఎం సహా పలువురు కేంద్రమంత్రులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ఇదిలాఉండగా, ఎన్డీయే కూటమిలో భాగమైన చంద్రబాబుకు కేంద్రం నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రానికి మెజార్టీ సీట్లు తగ్గడంతో చంద్రబాబు సపోర్టుతో మూడోసారి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.

విశాఖకు మరో వందే భారత్ రైలు

అమరావతి,: విశాఖకు మరో వందేభారత్ రైలు అందుబాటులోకి రానుంది. దుర్గ్-విశాఖపట్నం వందేభారత్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇప్పటికే విశాఖపట్నం- సికింద్రాబాద్, భువనేశ్వర్-విశాఖపట్నం, సికింద్రాబాద్- విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది అవుతుంది. రాయ్‌పుర్-విజయనగరం మార్గంలో ఇది మొదటిది. దుర్గ్-విశాఖపట్నం వందే భారత్.. దుర్గ్ నుంచి వారానికి 6 రోజులు 05.45 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు 13.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం-దుర్గ్ వందే భారత్ విశాఖపట్నం నుంచి వారానికి 6 రోజులు 14.50 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు రాత్రి 22.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ నెల 20 నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది. నాగ్‌పుర్-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ నుంచి ఇవాళ సాయంత్రం 4.15 గంటలకు వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభిస్తారు. నాగ్‌పుర్‌లో బయల్దేరే ఈ రైలు సికింద్రాబాద్ స్టేషన్‌కు రాత్రి 10.45 గంటలకు చేరుకోనుంది. ఈ రైలుకు స్వాగతం పలికేందుకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ స్టేషన్‌లో ఏర్పాట్లు చేస్తోంది. సికింద్రాబాద్-నాగ్‌పుర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది.

ఏపీ పీసీబీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ కృష్ణయ్య.. ఉత్తర్వులు జారీ!

అమరావతి,: ఏపీ కాలుష్య నియంత్రణా మండలి చైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ కృష్ణయ్య నియామకం అయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటివరకు సీఎస్ నీరబ్ కుమార్ పీసీబీ చైర్మన్ బాధ్యతలు చూస్తున్న విషయం తెలిసిందే. అంతకుముందు మాజీ సీఎస్ సమీర్ శర్మ సైతం పీసీబీ చైర్మన్‌గా పని చేశారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు ఆయన అనుకూలంగా పని చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన పీసీబీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. దీంతో కూటమి ప్రభుత్వంలో సీఎస్‌గా పని చేస్తున్న నీరబ్ కుమార్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు.ప్రస్తుతం నీరబ్ స్థానంలో ఆ బాధ్యతలను రిటైర్డ్ ఐపీఎస్ కృష్ణయ్యను ప్రభుత్వం అప్పగించింది. అందుకు సంబంధించి తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా, గత ప్రభుత్వానికి అనుకూలులు అని పేరు తెచ్చుకున్న వారిని చంద్రబాబు ప్రభుత్వం మార్చి వారి స్థానాల్లో వేరే వారికి అవకాశం ఇస్తోంది.

కేజ్రీవాల్‌ను కలవనున్న మనీష్ సిసోడియా



ఢిల్లీ : ఆప్ సీనియర్ నాయకుడు మనీష్ సిసోడియా సోమవారం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కలవనున్నారు. కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఈ భేటి ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రజలు కేజ్రీవాల్ కు "నిజాయితీ సర్టిఫికేట్" ఇచ్చే వరకు ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోకూడదని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆప్ జాతీయ కన్వీనర్ మాట్లాడుతూ "ప్రజలు తమను నిజాయితీపరులమని చెప్పినప్పుడు మాత్రమే "కేజ్రీవాల్ ముఖ్యమంత్రి, మనీష్ సిసోడియా డిప్యూటీ సిఎంలుగా ఉంటారని అన్నారు. సోమవారం పార్టీ కార్యకర్త ఒకరు మాట్లాడుతూ " కేజ్రీవాల్, సిసోడియా ఈ రోజు సమావేశం కానున్నారు. కేజ్రీవాల్ నిర్ణయం తర్వాత ఇది మొదటి సమావేశం. ఈ సమావేశంలో తదుపరి ముఖ్యమంత్రిపై కూడా చర్చ జరిగే అవకాశం ఉందన్నారు." సివిల్ లైన్స్‌లోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఈ సమావేశం జరగనుంది. ఎక్సైజ్ పాలసీ అక్రమాస్తుల కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్, తాను రెండు రోజుల్లో ఆప్ ఎమ్మెల్యేల సమావేశం నిర్వహిస్తానని, సిఎం పదవిని తన పార్టీ సహచరులలో ఒకరు బాధ్యతలు స్వీకరిస్తారని చెప్పారు. ఈ ప్రకటనతో కేజ్రీవాల్ భార్య సునీత, మంత్రులు అతిషి మరియు గోపాల్ రాయ్‌ల పేర్లు తెరపైకి వచ్చాయి.

ఒకే దేశం - ఒకే ఎన్నిక ... మరోమారు తెరపైకి తెచ్చిన బీజేపీ!!

ఒకే దేశం.. ఒకే ఎన్నిక (జమిలి ఎన్నికల) అంశాన్ని కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మరోమారు తెరపైకి తెచ్చింది. ఒకే దేశం - ఒకే ఎన్నిక అన్న తమ ఎన్నికల హామీ ముందుకు ఈ దఫాలోనే ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ తన భాగస్వామ్య పార్టీలతో కలిసి సిద్ధమవుతుంది. ప్రస్తుత ఎన్డీయే పాలనలోనే జమిలి ఎన్నికల నిర్వహణ మొదలవుతుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. జమిలి ఎన్నికలకు సంబంధించి త్వరలో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న ఈ సమయంలో ఈ అంశం తెరపైకి రావడం గమనార్హం. గత నెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోడీ ఎర్రకోట నుంచి జమిలి ఎన్నికలను ప్రస్తావించారు. దేశ వ్యాప్తంగా ఏటా ఏవో ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతుందంటూ వ్యాఖ్యానించారు. దీని నుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలో పరిష్కారమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకు రావాలని కూడా ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌పై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటయింది. తొలి దశల్లో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని మార్చిలో ప్రతిపాదించారు. వంద రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని, దేశ వ్యాప్తంగా ఎన్నికల చక్రాన్ని సమకాలీకరించాలని కమిటీ సిఫార్సు చేసింది. దీంతో జమిలి ఎన్నికల అంశం మరోమారు తెరపైకి వచ్చింది.

ప్రపంచ వచనాలు

'పాప పుణ్యాలనేటటువంటివి/ మీ చేతుల్లో ఉన్నవి/ అయ్యా అంటే స్వర్గం/ ఒరే అంటే నరకం/ కూడల సంగమదేవా!' ఇది బసవన్న చెప్పిన ఎన్నో వచనాల్లో ఒకటి. కన్నడిగుల విశిష్ట సారస్వతం వారి 'వచనాలు'. కన్నడ ఉపనిషత్తులుగా ఇవి కీర్తినొందాయి. వీరశైవ భావధార ఉద్ధృతంగా ప్రవ హించిన పన్నెండో శతాబ్దంలో ఇవి వెలువడ్డాయి. ఈ వచనకారులు ఒక్కరు కాదు, లెక్కకు మిక్కిలి. 'పారేనదికి/ ఒళ్లంతా కాళ్లు/ మండే నిప్పుకి/ ఒళ్లంతా నోళ్లు/ వీచే గాలికి/ ఒళ్లంతా చేతులు/ గుహేశ్వరా/ నీ వాళ్లకి/ ప్రతి అంగం లింగమే' అన్నాడు అల్లమ ప్రభు. ఛందస్సును అనుసరించకుండా, పాండిత్య ప్రకర్ష లేకుండా, సరళంగా, భావ ప్రధానంగా రాసిన ఈ వచనాలు అందులోని పదాల తూగు వల్ల ఒక లయను కలిగివుంటాయి. కొంతమంది శాస్త్రీయ సంగీత గాయకులు వీటిని ఆలపించడం కద్దు. మానవత్వాన్నీ, కాయక ధర్మాన్నీ ఈ వచనాలు చాటిచెప్పాయి. కులాల మధ్య, స్త్రీ పురుషుల మధ్య తేడాలను నిరసించాయి. జంగముడు ఏ కులానికి, ఏ వృత్తికి చెందినవాడైనప్పటికీ శివునిలా పూజనీయుడేబీ సహపంక్తి భోజనాదులకు అర్హుడే. ఈ విశాల దృక్పథంతో చెప్పి నందువల్లే వచనాలు భక్తేతరుల ఆదరణనూ చూరగొన్నాయి. వీరశైవ భక్తులను 'శరణులు' అన్నారు కాబట్టి, వాళ్లు రాసింది 'శరణ సాహిత్యం' అయ్యింది. ఈ సాహిత్యాన్ని మరింతగా ప్రపంచానికి చేరువ చేసే ప్రయత్నాలను బెంగళూరులోని 'బసవ సమితి' చేస్తోంది. 173 మంది వచనకారుల ఎంపిక చేసిన 2,500 వచనాలను వివిధ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో భిన్న భాషల్లోకి అనువదింప జేస్తోంది. ఇప్పటికే అరబ్బీ, పర్షియన్ లాంటి సుమారు 30 జాతీయ, అంతర్జాతీయ భాషల్లోకి అనువాదమైన వీటిని 2025 జనవరి కల్లా స్పానిష్, జర్మన్, జపనీస్, చైనీస్, ఫ్రెంచ్, నేపాలీల్లోకి తెచ్చే ప్రయత్నాల్లో ఉంది. పన్నెండో శతాబ్దంలో కళ్యాణకటకము నేలిన బిజ్జలుని కొలువులో బసవేశ్వరుడు మంత్రిగా పనిచేశాడు. వీరశైవ మతానికి ఎనలేని ప్రాబల్యాన్ని కల్పించాడు. బసవడు ఎంతటి కవియో అంతటి తాత్వికుడు. 'ఉన్నవాళ్లు/ గుళ్లు గోపురాలు కట్టిస్తారు/ లేనివాణ్ణి/ నేనేమి చెయ్యాలి?/ నా కాళ్ళే స్తంభాలు/ కాయమే కోవెల/ శిరసే బంగారు శిఖరం/ కూడల సంగమదేవా! విను/ చెడితే స్థావరం చెడుతుంది గాని/ జంగమం చెక్కుచెదరదు' అన్నాడు. బసవన్న స్థాపించిన ఆధ్యాత్మిక సంఘం 'అనుభవ మంటపం'. దానికి వేదిక ఆయన ఇల్లే. దీనికి అధ్యక్షుడు అల్లమ ప్రభు. అధ్యక్ష సింహాసనం పేరు శూన్య సింహాసనం. అనుభవ మంటపం అనే ఆలోచనే మేధా మథనానికీ, ప్రజాస్వామిక భావమార్పిడికీ ఉత్తేజాన్ని ఇచ్చేది. ఇందులో సుమారు 300 మంది శరణులు పాల్గొనేవారు. వాళ్లలో 'వీరరాగిణి' అక్క మహాదేవి సహా 36 మంది స్త్రీలు ఉండటం విశేషం. వీరిలో రకరకాల వృత్తులవాళ్లు ఉన్నారు. 'కట్టెలమ్ముకొనే మోళిగెయ మారయ్య, చెప్పులు కుట్టే మాదార చెన్నయ్య, తోళ్లు పదునుపెట్టే దోహర కక్కయ్య, బట్టలుతికే మడివాల మాచయ్య, వెదురు బుట్టలల్లే మేదర కేతయ్య, పడవ నడిపే అంబిగర చౌడయ్య...' వీళ్లు 'రామనాథా', 'సకలేశ్వరదేవా', 'అమరగుండ మల్లికార్జునా', 'సిద్ధ మల్లికార్జునా' అంటూ తమ ఇష్టదైవాలను మకుటంగా చేర్చుకొని తమ వచనాలను చెప్పారు. 'పిడకలు ఏరటంలోనే/ అయిపోతోంది బ్రతుకంతా/ ఇక నేను/ అన్నం వండేదెప్పుడు,/ తినేదెప్పుడు? కూడల సంగమదేవా' అన్నాడు బసవన్న. 'సువిశాలమైన కన్నడ సాహిత్య క్షేత్రంలో విహరిస్తుంటే వచనాల దగ్గరకు వచ్చేసరికి మనం ఒక తపోవనంలో అడుగు పెట్టినట్లుగా అనిపిస్తుంది. అక్కడ మనకు తారసపడేవారందరూ రుషులూ, సాధువులే! కల్మషంతో నిండిన మనుషుల అంతరంగాలు శుభ్రపడటానికి వారి బోధలు చాలు అనిపిస్తుంది' అంటారు ఈ వచనాల్లో కొన్నింటిని 'మాటన్నది జ్యోతిర్లింగం'గా పాతికేళ్ల క్రితమే తెలుగులోకి అనువదించిన దీవి సుబ్బారావు. తెలుగులో మొట్టమొదట మల్లికార్జున పండితుడు 'శివతత్వ సారం'లో బసవన్నను స్తుతించాడు. పాల్కురికి సోమనాథుడు ద్విపదల్లో బసవ పురాణము రచించి వీరశైవాన్ని ప్రచారం చేశాడు. ఒక తెలుగు కవి తొలిసారిగా రాసిన స్వతంత్ర పురాణం ఇది. శివభక్తులకు శ్రీశైలం మహోజ్జ్వల సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లింది. బసవన్నకు ముందువాడని చెప్పే దేవర దాసిమయ్య శ్రీశైలం వచ్చి ఆగమాలు, పురాణాలు చదువుకొన్నాడు. అల్లమ ప్రభు శ్రీశైలంలో సమాధి నొందాడు. అక్క మహాదేవి శ్రీశైల కదళీవనంలో కాలం గడిపింది. 'కొండల్లో కాక కంచెల్లో ఆడుతుందా నెమలి? /కొలనుల్లో కాక కాలువల్లో ఈదుతుందా హంస/ ...చెన్నమల్లికార్జునుడు కాక అన్యుల్ని తలుస్తుందా నా మనస్సు?' అంటూ తన జీవితాన్ని ఆ చెన్నమల్లికార్జునుడికే అర్పించుకుంది. 'మిణుగురులు ఎగిరితే/ నా ఆకలిదప్పులు అణగారినాయనుకొంటా/ మబ్బులు కరిగితే/ నా స్నానం కొరకు పంపిన జలమనుకొంటా/ కొండరాయి జారిపడితే/ నా తల్లో తురిమిన పూవనుకొంటా/ నా కంఠం తెగితే/ చెన్నమల్లికార్జునా!/ అది నీకర్పితమనుకొంటా' అని పాడుకుంది. ఆమె తపస్సు చేసిందని చెప్పే 'అక్క మహాదేవి గుహలు' ఏ శ్రీశైల యాత్రికుడికైనా దర్శనీయ స్థలం. 'అవగింజంత సుఖానికి/ సాగరమంత సంకటం/ తన్నే కోల్పోయి/ నిధిని సాధించానంటే/ అందమేముంది?/ గుహేశ్వరా' అన్నాడు అల్లమ ప్రభు. భక్తి పరవశంలో రాసినవైనప్పటికీ, అంతకుమించిన తాత్విక చింతననూ, మానవ స్వభావాన్నీ ఈ వచనాలు ఆవిష్కరించాయి. అంతేనా? ప్రతి భాషా మేలిమి సాహిత్యాన్నీ అలా పూనిక వహించి ఎల్లలు దాటించాలన్న ప్రేరణను కూడా ఇస్తున్నాయి.

'విమోచనం' అనడానికి బెరుకెందుకు

ఈ 17 సెప్టెంబరును 'ప్రజాపాలన దినోత్సవంగా' నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. 2022 సెప్టెంబరు 17నుండి రెండు సంవత్సరాలు ఆజాదికా అమృతోత్సవాన్ని పురస్కరించుకొని విమోచనదినంగా ఉత్సవాలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. కేంద్ర హోంశాఖామంత్రి సికింద్రాబాదు పరేడు గ్రౌండులో 17 సెప్టెంబర్ విమోచనదినం సందర్భంగా గత సంవత్సరం వరకు అధికారికంగా ఉత్సవాలలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు రెండుసార్లు ఈ రోజును "జాతీయ సమైక్యతా దినంగా" రెండు సంవత్సరాలు నిర్వహించారు. కేంద్ర హోంమంత్రిత్వశాఖ 12.03.2014 నాడు గెజిట్ నోటిఫికేషన్ ఇస్తూ, 17 సెప్టెంబరు నాడు విమోచన ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని ఉత్తర్వులను జారీచేసింది ఇంతవరకు ఈ రోజును విమోచనదినం, విలీనదినం, విద్రోహదినం అని ఉద్యమాల ముందు, ఉత్సవాల ముందు ప్రచారం జరిగేది. కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులలో విమోచన, విలీనం, రెండు పదాలూ ఉన్నాయి. 1999 నుండి జరగని ఉత్సవం చివరికి ఏదో పేరు మీద అధికారికంగా జరుగుతుందని కొంతవరకు ఆనాడు సంతృప్తి పొందారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఈ 17 సెప్టెంబరును "ప్రజాపాలన దినంగా" నిర్వహించాలని ఉత్తర్వులను జారీచేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సికింద్రాబాదు పరేడు మైదానంలో కేంద్ర హోంశాఖామాత్యులు 'విమోచన'మని, మిగతా రాష్ట్రంలో ఇక్కడి ప్రభుత్వం "ప్రజాపాలన" అని ఉత్సవాలను నిర్వహించడం పరస్పర వైరుధ్యంగా ఉంటుంది. రాజ్యాంగబద్ధం కాదు. నిజానికి, ఆ 17 సెప్టెంబర్ నాటికి ప్రజాపాలన లేదు. పోలీసు చర్య తరువాత, హైదరాబాదు సంస్థానం విమోచన పొందింది, భారతదేశంలో విలీనం అయింది. వెంటనే జె.ఎన్ చౌదరి, మిలిటరీ గవర్నర్ అఫ్ హైదరాబాద్ స్టేట్‌కు నియమించబడి 1949 వరకు ఉన్నారు. తరువాత ఎం.కె వేల్లోడిని భారత ప్రభుత్వం సి.ఎంగా నియమించింది. 1952లో బూర్గుల రామకృష్ణారావు ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రి అయినాకనే ప్రజాపాలన మొదలయినట్టు లెక్క. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ 1998 సెప్టెంబర్ 17నాడు విమోచన స్వర్ణోత్సవాన్ని నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎల్.కె అడ్వానీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేలాదిమంది ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్యన సమరయోధులైన ప్రతి ఒక్కరి దగ్గరికి అడ్వానీ స్వయంగాపోయి సన్మానం చేసినారు. కీ.శే. వందేమాతరం రామచందర్‌రావు, నిజాం వాహనం పైన బాంబు విసిరిన పవార్ గారితో పాటు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు హాజరైనారు. ప్రస్తుత హోంమంత్రి అమిత్ షా రెండు సంవత్సరాల క్రితం సికింద్రాబాదు పరేడు గ్రౌండులో విమోచన ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడంవల్ల ప్రజల కల నెరవేరింది. మహారాష్ట్రలో 2001లో, కర్ణాటకలో 2009లో 17 సెప్టెంబర్‌ను విమోచనదినంగా ఉత్తర్వులు జారీచేసి ఉత్సవాలను జరుపుతున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఇంకా తెలంగాణాలో విమోచన పదంపై మీమాంస కొనసాగడం విచారకరం. తెలంగాణా విమోచన కోసం హైదరాబాద్ సంస్థానంలోని ప్రతి గ్రామంలో పోరాటాలు జరిగినాయి. అతి సామాన్యులైన స్త్రీ పురుషులు ధృఢచిత్తులై సైనికులుగా పోరాడిన దృశ్యాలు, వారి త్యాగాలు అనన్యసామాన్యం. రాబోయే తరాలకు ఆనాటి అమరవీరుల చరిత్ర ప్రేరణదాయకం. గగుర్పాటు కలిగించే సాహసిక ఘట్టాలు ఎన్నో ఈ ఉద్యమ చరిత్రలో ప్రజ్వలించినాయి. ఈ జ్వాలనే పోలీసు చర్యకు సుగమమైన మార్గాన్ని ఏర్పాటు చేసింది. సమరయోధులు చిరస్మరణీయులు. వారు బలిదానం చేసిన స్థలాలు స్ఫూర్తినిచ్చే స్మృతి చిహ్నాలు. ఆనాడు పోరాటమే జరగకపోతే, హైదరాబాదు సంస్థానం ప్రత్యేక దేశంగా అవతరించిఉంటె, భారతదేశ పటమే ఛిద్రమై ఉండేది. ఇప్పుడు మనం చూస్తున్న "కాలుతున్న పూతోట"లలో భాగమయ్యేది. చరిత్రను స్మరించుకోవడం ఆత్మాభిమానానికి ప్రతీక. భారత ప్రభుత్వ ఉత్తర్వుల తరువాత మహారాష్ట్ర- కర్ణాటక మాదిరిగా అధికారికంగా విమోచన ఉత్సవాలను నిర్వహించి ఈ పోరాట ఘట్టాలను పాఠ్యాంశాలలో చేర్చాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగా వరంగల్ జిల్లా బైరాన్ పల్లిలో, పరకాలలో, వరంగల్ ఖిల్లా తదితర ప్రాంతాల్లో రజాకార్లు మారణహోమాన్ని సృష్టించారు. ఎన్నో గ్రామాలలో హైదరాబాదు సంస్థాన విమోచన కొరకు వేలాదిమంది రక్తతర్పణం చేశారు. అసలు హైదరాబాదు సంస్థానంలో బ్రిటీష్ వారికీ, నిజాంకు మధ్య జరిగిన ఒప్పందానికి వ్యతిరేకంగా 1800 సంవత్సరంలోనే పోరాటం పురుడుపోసుకుంది. ఈ పోరాటమే క్రమంగా స్వాతంత్ర సాధన వరకు కొనసాగింది. కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీ, మాతృభాషా నిషేధం, మత మార్పిడులు, పేదరికంతో విలవిలలాడుతున్న జీవన విధానాలపైన, రాబందుల్లా పీక్కుతింటున్న అరాచక శక్తులమీదా తమదైన పోరాటాన్ని ఎందరో మహనీయులు ఎంచుకున్నారు, ప్రాణత్యాగం చేసినారు. రాంజీ గోండ్ - కొమురం భీం తదితర గోండ్ వీరులు పోరాటం ప్రఖ్యాతిగాంచింది. 1857 జూలై 17న మౌల్వి అల్లాఉద్దిన్, తుర్రేభాజ్ ఖాన్ నాయకత్వంలో 500లకు పైగా ఉన్న "రోహిల్లా" దళం కోటీలో గల బ్రిటిష్ ప్రెసిడెన్సీపై దాడిచేసింది. ఫలితంగా తుర్రేభాజ్ ఖాన్‌ను హతమార్చి శవాన్ని తలక్రిందులుగా వేలాడదీశారు. అల్లాఉద్దిన్ అండమాన్ జైల్లో 1884లో కన్నుమూశాడు. ఇతడే అక్కడి కారాగారంలో శిక్ష అనుభవించిన ఏకైక హైదరాబాదు ఖైదీ. నిర్దాణమైన జనంలో ఉద్వేగాన్ని నింపి ఉరకలెత్తించిన చైతన్యపంతుల పేర్లు ఎన్ని ప్రస్తుతించినా ఇంకా మిగిలిపోతాయి. భారతదేశం శరీరమైతే హైదరాబాదు సంస్థానం ఒక గుండె లాంటిదని అది వేరుగా ఉండిపోకూడదని నినదించిన ఇమ్రోజ్ పత్రికా సంపాదకుడు షోయబుల్లా ఖాన్‌ను రజాకార్లు 22.08.1948న దారుణంగా హత్యచేశారు. ఈ సంఘటన నెహ్రూ ప్రభుత్వాన్ని కదిలించింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా రాస్తే చేతులు నరికేస్తాం అని రజాకర్ల నాయకుడు ఖాసిం రజ్వి రంకెలేసినా షోయబ్ వెనుకడుగు వేయలేదు. మతసామరస్యాన్ని కాపాడడానికి విశ్వప్రయత్నం చేసాడు, ఎత్తిన కలాన్ని దించలేదు. 1931లో కాన్పూర్‌లో గణేష్ శంకర్ విద్యార్థి "ప్రతాప్" అనే పత్రికా సంపాదకున్ని మతవాద శక్తులు ఇలాగే పొట్టన పెట్టుకున్నాయి. సంపాదకులుగా ఉండి మత సామరస్యానికి, దేశ స్వాతంత్రం కోసం చనిపోయిన వారిలో ఒకరు ఉత్తరప్రదేశ్ వారైతే, రెండవవారు మన హైదరాబాదీయుడు. గణేష్ శంకర్ విద్యార్థి పేరిట అనేక పుస్తకాలు ప్రచురించబడ్డాయి. ప్రభుత్వం తరుపున ఆయన పేరిట కాలేజీలు స్మారక కట్టడాలు వెలిసినాయి. మన షోయబుల్లా ఖాన్ పేరు కనీసం మన పిల్లలు చదువుకోవడానికి పాఠ్యాంశాలలోనైనా చోటుకు నోచు కోలేదు. ట్యాంక్‌బండ్‌పైన ఆయన విగ్రహ ప్రతిష్టకు స్థలం దొరుకలేదు. హైదరాబాద్ సంస్థాన విమోచన చరిత్ర స్ఫూర్తికి అనుగుణంగా మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు ఏవిధంగానైతే అధికారికంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నాయో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని, అందరు తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అంకితం కావాలని ఆశిద్దాం.

చైనాలో దర్శకత్వం.. దుబాయ్‌లో స్క్రీన్‌ప్లే..
తెలంగాణ నుంచి చేతులు మారుతున్న వందల కోట్లు

తెలంగాణలో కమీషన్ ఖాతాలు..
కోట్లల్లో డబ్బులు
మ్యూల్ ఖాతాల డబ్బంతా క్రిప్టోగా మార్పు
చైనా, దుబాయ్‌లలో కింగ్‌పిన్‌లు
చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు

చట్టవిరుద్ధంగా సంపాదిస్తున్న డబ్బును తమ ఖాతాలకు చేరవేసేందుకు సైబర్ మోసగాళ్లు కొత్తమార్గాన్ని ఎంచుకున్నారు. కమీషన్ల ఆశ చూపుతూ మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ ద్వారా కోట్లు దారి మళ్లిస్తున్నారు. ఇందుకు తెలంగాణను కేంద్రంగా ఎంచుకొని ఇక్కడి అమాయకులను ఇరికిస్తున్నారు.

హైదరాబాద్,: తెలంగాణ నుంచి వందల కోట్లు చేతులు మారుతున్నాయి. రాష్ట్రంపై ప్రత్యేక దృష్టిసారించిన సైబర్ నేరగాళ్లు.. మనవాళ్లను నమ్మించి మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ తీయించి.. ప్రతిరోజూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. ఆ కొల్లగొట్టిన డబ్బును ఏకంగా క్రిప్టోలోకి మార్చి.. సైబర్ కింగ్‌పిన్‌లకు పంపుతున్నారు.